ANDHRA PATRIKA, MADRAS
ఎంచవు ముద్రణము
వెల రు 4-0-0
పోస్టేజి రు 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

తెలుగు వెలుగులు
గ్రంథకర్త:
కీ॥ శే॥ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 3/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1

Regd. No M 1118 సంపుటం 37 సంచిక నెం 240 వికృతి సం॥ కార్తీక బ॥ సప్తమి శనివారం 2-12-1950 విడిపత్రిక వెల 1 అణా.

కొరియాయుద్ధంలో విజయసాధనకు అణుబాంబుప్రయోగం?

అమెరికా చాలకాలంగా ఆలోచిస్తున్నట్లు ట్రూమన్ ప్రకటన

సమితినిర్ణయంతో నిమిత్తంలేదని అధ్యక్షుని వివరణ: వివిధవర్గాల ఆందోళన

వాషింగ్టన్, నవంబర్ 30. కొరియాలో అటంబాంబును ప్రయోగించే విషయమై మొదటినుంచీ ఆలోచన జరుగుతూనే ఉన్నదని అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ నేడు వెల్లడించాడు

"అటంబాంబును ఉపయోగించవలసినదీ లేనిదీ, రంగంలో ఉన్న సేనానులే నిర్ణయించాలి అది ఉపయోగించాల్సిన అవసరం రాదనే నేను ఆశిస్తున్నాను. దానిని ఉపయోగించటానికి ఐక్యరాజ్య సమితి అవసరంలేదు అది అమెరికాకు గల అనేక ఆయుధాల్లో ఒకటి దానిని ఉపయోగించే అధికారం అమెరికాకు ఉన్నది" అని ట్రూమన్ ఉద్ఘాటించాడు.

పత్రికా విలేఖరులు ప్రతివారం జరిపే గోష్ఠిలో కొరియా యుద్ధగతిని గురించి చర్చిస్తూ, మంచూరియా సరిహద్దులకు అవతల ఉన్న చైనా స్థావరాలపై మెకార్థర్ సేనలు దాడి చేస్తవా అని ప్రశ్నించగా ఆ విషయమై విలేఖరులగోష్ఠిలో సమాధానం ఇవ్వలేనని ట్రూమన్ జవాబిచ్చాడు దానిమీద పత్రికా విలేఖరులు అటంబాంబును ఉపయోగించే విషయమై ఆలోచన జరుగుతున్నదా అని ప్రశ్నించారు ఈ ప్రశ్నకు జవాబిస్తూ ట్రూమన్ పై అంశాలను వెల్లడించాడు.

ఇంతకుముందు తాను చేసిన ఒక ప్రకటనను పట్టి అటంబాంబును ఉపయోగించటానికి సమితి అనుమతి కావాలన్న అర్థం స్ఫురిస్తున్నదనీ, అది నిజమేనా అని విలేఖరులు ప్రశ్నించగా, అటంబాంబు విషయంలో అనుమతి అవసరం లేదనీ, కమ్యూనిస్టు చైనా పట్ల ఎటువంటి వైఖరిని అవలంబించాలో మాత్రమే సమితి నిర్ణయించాలనీ ట్రూమన్ జవాబిచ్చాడు.

2-వ పేజీ చూడుడు

చక్కెరవిషయంలో ప్రభుత్వ విధానం

న్యూఢిల్లీ, డిసెంబరు 1 పంచదార విషయంలో భారతప్రభుత్వం ఒక కొత్తవిధానాన్ని అనుసరించదలచుకొన్నదని, ఆ విధానాన్ని నేడు పార్లమెంటులో ప్రకటిస్తుందని అనుకుంటున్నారు.

రష్యాకు గల అటంబాంబులు

న్యూయార్కు, నవంబర్ 30 రష్యాకు ఇప్పుడు 60 అటంబాంబులు నిలవఉన్నవనీ వెలికి వాలుకు చూ॥వ కొత్తి వాటిని తయారుచేస్తున్నదనీ కొన్ని అమెరికన్ వర్గాలు చెపుతున్నవి

ఈ బాంబులను కొండలను తొలిచి వాటిలో దాచిపెడుతున్నారనీ, అవి ధూమట్టానికి 400 అడుగులు కింద గా ఉన్నవనీ వాళ్లు చెప్తున్నారు

అటంబాంబు ఉత్పత్తి కేంద్రాలను మందుగనులు, ఎలక్ట్రిక్ తీగలు, రాడార్ అలారంలు, రక్షకులు మొదలైనవి పెట్టి కాపలా కాస్తున్నారనీ, అది కేవలం విమానాల వల్ల వేటిని చేరటం సాధ్యమనీ వాళ్లు వర్ణిస్తున్నారు అయితే అక్కడ విమాన విధ్వంసక ఫిరంగులు కూడా దిట్టంగా చేర్చబడినవట (గ్లోబ్)

"కొత్తసంవత్సరముతో ఆంధ్రదేశానికి కొత్త రాష్ట్ర కాంగ్రెసు సంఘం"

పాటిల్ ప్రతినిధి శ్రీ పి. ఎం. రాజే ఆశయం

గుంటూరుకు పంచాయతీ ఎన్నికలు మళ్లీ జరుగవు"

మద్రాస్, డిసెంబరు 1

"కనీసం కొత్త సంవత్సర రంభానికి (జనవరి 1 వ తేదీ) ఆంధ్రదేశానికి కొత్తరాష్ట్ర కాంగ్రెసు సంఘం ఏర్పడగలదని ఆశించుచున్నాను 15 వ తేదీవరకు ఎన్నికలకు ముందు చెయ్యవలసిన పన్నాహాలంతా జరుగగలదు" అని ఆంధ్రకాంగ్రెసు ప్రత్యేకాధికారి పాటిల్ ప్రతినిధి పి ఎం రాజేగారు నేడు ఆంధ్రపత్రిక ప్రతినిధి సంప్రదించగా తెలిపారు నేడు బొంబాయి మెయిలులోవచ్చిన రాజేగారు ఉడ్ల్యాండ్స్ హోటల్‌లో శాసనసభ్యుల పరిశీలన జరిపే సక్రమ శాసనసభ్యుల ప్రకటించిరి శ్రీ రాజేగారిట్లు తెలిపారు "ఇవాళ మద్రాసు శాసనసభ్యుల పరిశీలనను ముగించాను పాయింత్రింలోపున చిత్తూరు జిల్లా ప్రాంతమైన వాయల్పాడులో ఒక స్థానమునకు శాసనసభ్యుల పని ముగించుకొని రాత్రి గుంటూరు వచ్చుతున్నాను 2-3 తేదీలు గుంటూరులో శాసనసభ్యుల పరిశీలన చూచుకొని 4 వ తేదీకి కర్నూలు వెళ్లెదను."

మద్రాసు ఎన్నికలు

మద్రాసునుంచి రష్యా కాంగ్రెసుకు ఎన్నుకోబడవలసిన సభ్యుల ప్రతినిధుల ఎన్నిక ఈనెల 15, 16 తేదీల ప్రాంతమున జరుగవచ్చును మద్రాసు ఎన్నికల పర్యవేక్షణకు 15 16 తేదీల పునః మద్రాసు రాగలను 15 వ తేదీ నుంచి 23 వ తేదీ లోపల ఆంధ్ర కాంగ్రెసు ఎన్నికలు జరిగిన తర్వాత నేను బొంబాయి వెళ్లిపోయెదను 15 వ తేదీ ప్రాంతముల ఆంధ్ర ఎన్నికల నిర్వహణ నిమిత్తం పాటిల్ గారు నియమించిన పర్యవేక్షణాధికారి మహాశిబ్దేగారు, మరి 16 గురు బృందము రాగలరు"

కాంగ్రెసువారి సహకారం

"ఆంధ్రదేశంలో పనకటిమాదిరిగా ఇక ఎన్నికల్లో తగవులువుండవనుకొందును ఆంధ్రదేశమందలి కాంగ్రెసువాదులు సహకారము చేసినచో మా నిర్మితకార్యక్రమం ప్రకారం ఎన్నికల తదంగం ముగించి కొత్తసంవత్సరానికి కొత్తరాష్ట్రకాంగ్రెసును నిర్మించే పని పూర్తిచేయగలమని నే ఆశించుచున్నాను" అని రాజేగారు ఒకప్రశ్నకు సమాధానంగా చెప్పిరి

(2 వ పేజీ చూడుడు)

పాకిస్థానులో భారత పత్రికాధిపతుల సంచారము

—(o)—

పాకిస్థాన్ ప్రభుత్వ నిరాకరణ

కరాచీ, నవంబరు 30 భారత పత్రికా సంపాదకసభ రాయబారవర్గము పెషావర్, లాహోరు, రావల్పిండి క్వెట్టా దర్శింప నివ్వబలెనని పాకిస్థాన్ పత్రికా సంపాదక సభాధ్యక్షుడు పీరాలీ మహమ్మద్ రషీద్ గారించిన ప్రార్థనను పాకిస్థాన్ప్రభుత్వమువారు 'వ్యూహాత్మక రచనా సంబంధములను కారణములకుగాను' నిరాకరించిరనీ తెలియుచున్నది.

ఇటీవల కలకత్తాలోజరిగిన ఇండో-పాకిస్థాన్ సంయుక్త పత్రికా సంఘ సభలో ఈ ఆహ్వానమును మంజూరీన్ గారును, పీర్ రషీద్ గారును గావించియుండిరని తెలియుచున్నది

పారిశ్రామిక అధికోత్పత్తి సాధనకు భారతప్రభుత్వచర్యలు: మెహతాబ్ అధ్యక్షుడుగా రెండుప్రత్యేకసంఘాలస్థాపన

న్యూఢిల్లీ, నవంబరు 30 ప్రస్తుతమున్న పరిశ్రమాగారాలలో సాధ్యమైనంత అధికోత్పత్తి జరిగేటట్లు చూడడానికి, పరిశ్రమల అభివృద్ధికి ఒక ప్రణాళిక తయారుచేయడానికి భారత ప్రభుత్వం నేడొక "పారిశ్రామికాభివృద్ధిసంఘం" నియమించింది

బట్టల పరిశ్రమకు ప్రత్యేకంగా మరొక సంఘం నియమించడమైనది

కేంద్రపరిశ్రమల శాఖామంత్రి శ్రీహరికృష్ణ మెహతాబ్ ఈరెండుసంఘాలకు అధ్యక్షుడుగా వ్యవహరిస్తాడు.

పారిశ్రామికాభివృద్ధి సంఘం శాలుగు సాధ్యతలను నిర్వహించవలసి ఉన్నది మొదటది, ఆయాపరిశ్రమల నిర్వహణను పరిశీలించి అధికోత్పత్తి చేయడానికి తీసుకొనవలసిన చర్యలను సూచించి, అవసరమైతే శాస్త్రీయ లక్ష్యాలను నిర్దేశించి, ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి తగిన ప్రతిపాదనలు చేయడము. రెండవది, పరిశ్రమాగారాల అభివృద్ధికి తగిన సూచనలు చేయడము. మూడవది, లాభకరం కాని కర్మాగారాల విషయంలోను, ఇంకా అట్టి సమస్యల గురించి సూచనలు చేయడము. నాలుగవది, అంతిమంగా వాటిని అభివృద్ధి పరచవలసిన విధానాలపై సూచనలు చేయడము.

పారిశ్రామికాభివృద్ధి సంఘంలో ప్రముఖ పరిశ్రమల యజమానులు, ఇరువురు ప్లానింగు కమిషన్ సభ్యులు ఉన్నారు కార్మిక సంఘాల ప్రతినిధులతో కూడా ఇటి సంఘాన్ని నియమించాలని ప్రభుత్వం తలుస్తున్నది.

బట్టల పరిశ్రమ అభివృద్ధికి ఒక ప్రణాళికను తయారు చేసి దానిని ప్రయోజనకర మయ్యేవిధంగా అమలు జరుపడానికి వలసిన చర్యలను సూచించడం టెక్స్‌టైల్ అభివృద్ధి సంఘం కర్తవ్యం ఈసంఘంలో సభ్యులుగా బట్టల పరిశ్రమ ప్రతినిధులు ఏడుగురు, కార్మికసంఘాల ప్రతినిధులు ముగ్గురు ప్లానింగు కమిషన్ సభ్యులు ఇరువురు ఉన్నారు

బట్టలపైనా, పత్తిపైనా ఉన్నకంట్రోల్సు అమలు జరపడంలో తొడ్పడే నిమిత్తం ప్రభుత్వం మరొక సంఘాన్ని నియమించింది బొంబాయి ప్రభుత్వ సహకారశాఖామంత్రి శ్రీమొరార్జీ దేశాయ్ ఈసంఘానికిఅధ్యక్షుడు టెక్స్‌టైల్ కమిషనర్ శ్రీ టి పి భారత్ కార్యదర్శిగా వ్యవహరిస్తాడు

కొరియాపరిస్థితిపైట్రూమన్‌తోసంప్రదింపులకు అట్లీ వాషింగ్టన్ ప్రయాణం

లండన్, నవంబర్ 30 "కొరియా పరిస్థితిని తీరుతో చర్చించటానికి నేను వాషింగ్టన్ వస్తున్నానని ప్రెసిడెంట్ ట్రూమన్‌కి సూచించాను దానికి ఆయన అంగీకరించాడు. నేను వెళ్లు వాషింగ్టన్ వెడుతున్నాను" అని బ్రిటిషు ప్రధాని అట్లీ నేటి రాత్రి ప్రకటించాడు.

నేటి సాయంత్రం తన మంత్రివర్గంతోనూ, అంతకుముందు ఫ్రాన్సు, కెనాడా, బెల్జియన్ బలాధిపతులతోనూ, ఆ తరువాత వాషింగ్టన్‌లోని బ్రిటిషు రాయబారి సర్ ఆలివర్ ఫ్రాంక్స్‌తో టెలిఫోన్ లో నూ, సంప్రదింపులు జరిపినమీదట అట్లీ ఈ నిర్ణయాన్ని వెల్లడించాడు.

(2-వ పేజి చూడుడు)

దూరప్రాచ్యదేశాలలో బ్రిటిష్ ప్రతినిధుల సమావేశం

లండన్, నవంబరు 30 దూరప్రాచ్య ఆగ్నేయ ఆసియా దేశాలలోని బ్రిటిష్ ప్రభుత్వ రాయబారులు గవర్నర్లు ఈ ప్రాంతంలో ఉన్న భూతల వైమానిక నౌకాదళాల సేనానులు డిసెంబరు 7-వ తేదీన మలయాలో సమావేశం అవుతారని విదేశాంగ కార్యాలయం ఈవేళ ప్రకటించింది

ఇటువంటిసమావేశమేఒకటిఇదివరకోసారి 1948-49 లో జరిగింది

సమావేశం ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిషు కమిషనరు జనరల్ మాల్కొల్మ్ మాక్డొనాల్డు అధ్యక్షతనజరుగుతుంది ఈ క్రింది దేశాలలోని బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధులు సమావేశంలో పాల్గొంటారని తెలుస్తున్నది ఉపాశ; ఇండోనీషియా, బర్మా, ఫిలిప్పీన్సు ఇండోచైనా; సయాం, హాంకాంగ్, సింగపూర్, ఉత్తరబోర్నియా, సారవాక్‌ల గవర్నర్లు కూడా సమావేశానికి హాజరవుతారు ఆగ్నేయఆసియా దూరప్రాచ్య వ్యవహారాల గురించి సమావేశంలో చర్చించటం అవుతుంది. ఇండియా మొదలైన దేశాలలోని బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి వస్తారాఅని ప్రశ్నించగా, విదేశాంగ కార్యాలయప్రతినిధి దానికి సమాధానంఇవ్వలేదు

దూరప్రాచ్యంలో పర్యటనచేస్తున్న బ్రిటిషు విదేశాంగకార్యాలయము ప్రత్యేకప్రతినిధి సర్ ఎడ్గార్ జెనింగు కొద్దిరోజులలో టోకియోనుంచి న్యూఢిల్లీ వెడ్తానని ఆయన కూడా ఈ సమావేశంలో పాల్గొంటాడో పాల్గొనడో తాను చెప్పలేనని, అతడు అన్నాడు బ్రిటిషుప్రభుత్వ విదేశాంగవిధాన దృష్ట్యా మలయాలో జరగబోయే ఈ సమావేశానికి చాలా ప్రాధాన్యం ఉంటుందని తెలుస్తున్నది



గంటల పంచాంగం

వికృతి సం॥ కార్తిక బ॥ సప్తమి
1950 సం॥ డిసెంబరు 2 శనివారం

శు॥ సప్తమి వ 9.45 వరకు వ 8-29 వర్జ్యం
రా 11-36 ల 1-14 వ

బ॥ అష్టమి డిసెంబరు 3 ఆదివారం

ఆ॥ అమ వ 9-44 పూర్వ వ 8-53 వర్జ్యం
రా 10-58 ల 12-32 వ

ఆంధ్రపత్రిక

వికృతి సం॥ కార్తిక బ॥ సప్తమి
శనివారం

ఒరులేయవి యొనరించిన సరవరి,
యప్రియము తనమనంబున కగు దా
నొరులకునవి సేయకునికి పరాయణము
పరమధర్మపథముల కెల్ల
(మహాభారతము)

అణుబాంబు ప్రయోగము

రష్యాతో యుద్ధము ప్రారంభమైన, పశ్చిమరాజ్యములు ముందుగ రష్యాపై అణుబాంబును ప్రయోగింపవలెనని సుప్రసిద్ధ తత్వవేత్త రసెల్ సలహా ఇచ్చినపుడు ఆ సలహాను ఆలించి అమలు జరుపవలసిన సమయము ఇంతలో ఆసన్నమగునని రస్సెల్‌కూడ ఊహించియుండడు "జపాన్‌పై అణుబాంబును ప్రయోగించుటవలన మంచి ఫలితము లభించినది కనుక ఇపుడు చైనాపైకూడ ఆ బాంబును ఎందుకు ప్రయోగించకూడదో నాకు అర్థమగుటలేదు"ని అమెరికా సెనెట్ సభ్యుడు బ్లూయిస్టర్ ప్రకటించిన 24 గంటలలో "ఆ విషయము కొరియా యుద్ధము ప్రారంభమైనప్పటినుండి ఆలోచనలోనే యున్నది" అని అమెరికా అధ్యక్షుడు వెల్లడిచేయునని సెనెటర్ బ్లూయిస్టరేగాక ప్రపంచ రాజకీయవేత్త లెవ్వరు అనుకొనియుండరు కనుకనె ట్రూమన్ అధ్యక్షుని ప్రకటన చూడగనె బ్రిటిష్ ప్రధాన మంత్రి అమెరికాలోని తమ రాయబారితో సంప్రతింపులు జరుపుట, వెంటనే ట్రూమన్‌తో సమాలోచనలకై వాషింగ్టన్‌కు ప్రయాణమై వెళ్లదలచుట జరిగినది

క్రిందటి రెండుమూడు రోజులుగ కొరియాయుద్ధమును ముగించుటకు అణుబాంబును ప్రయోగింపవలెనని వెలువడుచున్న సూచనలను పరిశీలించిన అట్టి ప్రయోగము నైతికముగ, రాజకీయముగ సమర్థనీయమా అను విషయము ఆలోచనకే వచ్చినట్లు కన్పించదు అణుబాంబుప్రయోగమును ఎవరు అనుమతింపవలెను, అణుబాంబును ఎపుడు ఉపయోగింపవలెనో నిర్ణయించువారెవరు? మొదలగు ప్రశ్నలకె ప్రపంచ రాజకీయవేత్తలు ప్రాధాన్యమిచ్చుచున్నట్లు కన్పించుచున్నది అమెరికా శాసనము ననుసరించి అమెరికా అధ్యక్షుడె అట్టి ప్రయోగమును అనుమతింపవచ్చునని ట్రూమన్ కార్యాలయ వివరణ స్పష్టము చేయుచున్నది

కొరియా యుద్ధమును శీఘ్రముగ ముగింపుచేయుటకు అణుబాంబును ప్రయోగింప వలసినదని అమెరికా అధ్యక్షుడు ఏక్షణములోనైన ఉత్తరువు లివ్వవచ్చును అవకాశమున్న జనరల్ మెక్ ఆర్థర్, ట్రూమన్ అనుమతింపగలడను విశ్వాసముతో ఈ సరికి కొరియాపై అణుబాంబులను ప్రయోగించియుండును ఉత్తర కొరియాలో కమ్యూనిస్టు చైనా సేనల విజృంభణమువలన మెక్ ఆర్థర్ సేనలు సర్వనాశనము కాగల ప్రమాదమేర్పడినది కమ్యూనిస్టు చైనా రాజీమార్గమున తన సేనల నుపసంహరించుకొనుట అసంభవము. సైనిక సంఖ్యా బలముతో కొరియా యుద్ధమున జనరల్ మెక్ ఆర్థర్ విజయమును సాధింపగల పరిస్థితులు గతించినవి ఆయుధ ఆధిక్యతవలన నే కొరియా విజయము సాధ్యమని ట్రూమన్ అధ్యక్షుని విశ్వాసము

మెక్ ఆర్థర్ దూరాలోచన లేక తన సేనలను ఉత్తర కొరియా ఆక్రమణకు అనుమతించుటవలన ఏర్పడిన ఈ విషమస్థితిని తొలగించుటకు అణుబాంబును ప్రయోగించిన కొరియా యుద్ధము తృతీయ ప్రపంచ సంగ్రామమునకు దారితీసిన ఆశ్చర్యపడవలసిన దేమియు ఉండదు జపాన్ యుద్ధమును శీఘ్రముగ ముగింపు చేయుటకు అమెరికా అణ్వస్త్ర ప్రయోగముచేసినపుడె అమెరికా చర్యపై తీవ్ర వాదోపవాదములు ప్రారంభమైనవి రాజకీయ వేత్తలు సమర్థించినను అణుబాంబు నిర్మాణమునకు కారణభూతులైన శాస్త్రవేత్తలు మాత్రము ఈ విధముగ అణ్వస్త్రశక్తిని మానవజాతి సర్వనాశనమునకు వినియోగించుటను విమర్శించిరి

మొన్న కామన్సుసభలో ప్రసంగించుచు బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్ కొరియాలో సాధింపవలసినది సైనిక విజయముగాక, రాజకీయవిజయమని సూచించెను కమ్యూనిస్టుచైనా వైఖరి మారిన ఇది సాధ్యమనికూడ బెవిన్ స్పష్టముచేసెను చైనా విధానము మారవలెనన్న ఫార్మోజానుండి అమెరికా తన సైన్యమును, నౌకాదళమును ఉపసంహరించుకొనవలెను ఫార్మోజాలో తలదాచుకొని చైనా పునరాక్రమణకు సన్నద్ధమగుచున్న జనరలిస్సిమో చాంగ్ కైషేక్‌కు రక్షణ నిచ్చుటను మానివేయవలసియుండును ఇది జరిగిన సమితిలో చైనా ప్రాతినిధ్య సమస్యకూడ సులభముగ పరిష్కారమగును అమెరికా తన సైన్యములనుపసంహరించుకొనిన అనంతరము చాంగ్ కైషేక్ ఎంతోకాలము ఫార్మోజాను రక్షించుకొనజాలడు చైనాను వదలిపోకతప్పదు అట్టి పరిస్థితులలో క్యుమింటాంగ్ ప్రతినిధులు తామే చైనాప్రతినిధులమని సమితిలో చెప్పుకొనజాలరు

సమితిలో చైనాకు సభ్యత్వము లభించిన కొరియాసమస్యను, భారత ప్రధానమంత్రి ఇదివరలో సూచించినట్లు, రాజీమార్గమున పరిష్కరింపవీలుగావచ్చును ఈవిధముగ తృతీయ ప్రపంచసంగ్రామమునకు దారితీయగల సమస్యల సాత్వికపద్ధతులపై పరిష్కరించుటకు అవకాశముండగ అమెరికా వీటినన్నింటిని వర్జించి బాంబును ప్రయోగించుటకు తీర్మానించుట జరిగిన ఈ అదను చూచుకొని అమెరికా ప్రజాస్వామిక రాజ్యములకు "రష్యాను చూపి భయపెట్టి" తన ఆధిపత్యమును సుస్థిరము చేసుకొనుటకు ప్రయత్నించుచున్నదను భావము కలుగును

చైనా విధానమువలన కొరియా యుద్ధము దీర్ఘకాలికయుద్ధముగ పరిణమించుటె గాక నివార్యమైన జనష్టమెంతయొ జరుగుచున్నది కమ్యూనిస్టు చైనా సభ్యదేశముల సంఘమున సభ్యత్వమును కోరు నెడల ప్రస్తుత విధానమును విరమించి సమాధాన వైఖరిని అవలంబింపవలసియుండును అమెరికా అణుబాంబును ప్రయోగింపక చైనాకు తనస్థితిని పునర్విచారించుటకు అవకాశమిన్నవలెను

పాకిస్థాన్‌లో ఉప్పు కంట్రోలు

కరాచీ, నవంబరు 30: పాకిస్థానులో సముద్రలవణముయొక్క ధరలను, పంపకమును రవాణాను కంట్రోలుచేయు అధికారమును పాకిస్థాన్ ప్రభుత్వమువారు గైకొనిరని నేడు ప్రకటన వెలువడినది కరాచీ నుండి తూర్పు పాకిస్థానుకు ఉప్పు రవాణాను కంట్రోలు చేసి, తూర్పు బెంగాలుకు సరసమగు ధరలకు ఉప్పు లభ్యమగునట్లు చేయుటకు పాకిస్థాన్ ప్రభుత్వము యీ అధికారములను గైకొనెనని ప్రకటన తెలుపుచున్నది

కొరియాపై అణుబాంబు ప్రయోగం?

1-వ పేజీ తరువాయి

కొరియాలో ఆటంబాంబుని ఉపయోగింపమని మెకార్థర్ స్వయంగా ఉత్తరువు ఇవ్వవచ్చునన్న అర్థం ట్రూమన్ ప్రకటనలో లేదని వైట్‌హౌస్ నేడొక ప్రకటనలో వివరించింది అమెరికన్ చట్టాన్నిపట్టి ఆటంబాంబులు అణుశక్తి కమిషన్ యాజమాన్యంకింద ఉన్నవనీ, ఒక్క అమెరికన్ అధ్యక్షుడు మాత్రమే వాటి ఉపయోగానికి ఉత్తరువు నివ్వగలడనీ ఈ ప్రకటన వివరించింది

యుద్ధం మొదలైనప్పటినుంచీ ఆటంబాంబు ప్రయోగాన్ని గురించి ఆలోచన జరుగుతూనే ఉన్నది మాసేనలు యుద్ధంలోకి దిగినప్పుడల్లా, మాటన్న వివిధాయుధాల ఉపయోగాన్ని గురించి చర్చ జరగటం మామూలే ఒక ఆయుధ ఉపయోగాన్ని గురించి చర్చ జరిగినదంటే ఆ ఆయుధం మాకు ఉన్నదని వేరే చెప్పక్కర్లేదు ప్రెసిడెంట్ ఒక్కడే ఆటంబాంబుని ఉపయోగించే ఉత్తరువుని ఇవ్వగలడు ఆ ఉత్తరువును ఇచ్చిన తరువాతి, దానిని ఎక్కడ, ఎట్లా ఉపయోగించేదీ ప్రాంతీయ సేనాని నిర్ణయించగలడు" అని వైట్‌హౌస్ ప్రకటన వివరిస్తున్నది

(కేవలం బాంబుని ఉపయోగించాలా లేదా అన్న విషయంలోనే అధ్యక్షుని ఉత్తరువు అవసరమనీ, ఒకసారి ఉత్తరువుని సంపాదించినతరువాత, మెకార్థర్ దానిని తన ఇష్టానుసారం ఉపయోగించుటకే అధికారం ఉన్నదనీ, యీవ్యాఖ్యానంవల్ల అభిప్రాయం ఏర్పడుటానికి అవకాశం ఉన్నది—సం॥)

యూరప్ స్థావరాలకు ఆటంబాంబుల తరలింపు

వాషింగ్టన్, నవంబర్ 30 ఆటంబాంబులు ఉత్పత్తిని దొక్కువచేయటం కోసం 100 కోట డాలర్లను మంజూరు చేయవలసినదని అమెరికన్ కాంగ్రెసును ట్రూమన్ కోరబోతున్నాడని గ్లోబ్ విలేఖరి తెలియజేస్తున్నాడు ఈబాంబులను అవసరమైతే యూరప్‌లోని శత్రుద్ధ స్థావరాలకు సప్లయి చేయాలని కూడ నిర్ణయించబడుతుందనీ, అయితే యీ నిర్ణయాన్ని బహిరంగపరచరనీ కూడా అతడు తెలియజేస్తున్నాడు

దూరప్రాచ్యంలోని విమాన పరిస్థితుల్లో అమెరికా విమానమైనా ఉన్న సమయంలో, పెరల్ హార్బర్ లాడివంటి ఆకస్మిక దాడి ఎల్లిమ యూరప్ పైన జరక్కుండా నివారించే నిమిత్తం, బ్రిటన్, పశ్చిమ జర్మనీలకు బాంబర్లు, జెట్ ఫైటర్లు ఇంకా పేలగంగా సప్లయిచేయబడతవి

అమెరికన్ సైన్యంలో కొంగ్రెసుపాలిన సేనల్లో ఎక్కువభాగం ఇప్పటికే ప్రత్యేకదళాల్లో విమగ్నమై ఉన్నప్పటికీ, రిజర్వు బలాల శిక్షణపూర్తి కానప్పటికీ త్వరలోనే అమెరికా యూరప్‌కు దాదాపు చేసిన అదనపు బలాలను పంపవచ్చును

విదేశ ప్రతినిధుల మౌనం

లేక్‌సక్సెస్, నవంబర్ 30 ఆటంబాంబు ఉపయోగంమీద ట్రూమన్ చేసిన ప్రకటనమీద వ్యాఖ్యానించటానికి కమ్యూనిస్టుచైనా ప్రతినిధివర్గం నిరాకరించింది. పోలియట్ ప్రతినిధి మాలిక్ కూడా అట్లాగే నిరాకరించాడు. సమితి ప్రతి శిబిరాల్లో ఎవ్వరూ అధికారరీత్యా వ్యాఖ్యానించలేదు

ఫ్రెంచి విదేశ కార్యాలయ వ్యాఖ్య

పారిస్, నవంబరు 30 ఫ్రెంచి విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ఉద్యోగి ప్రెసిడెంట్ ట్రూమన్ కొరియాపై ఆటంబాంబును ప్రయోగించే విషయమై చేసిన ప్రకటనమీద ఈ కింది విధంగా వ్యాఖ్యానించాడు.....

"నుంచూరియా మీద ఆటంబాంబు వేయటమన్న విషయం విశ్వరాజ్య సమితి నిర్ణయానికి లోబడినదని ట్రూమన్ చెప్పటం ఉచితంగా ఉన్నది కొరియామీద ఆటంబాంబు ప్రయోగించ వలసినంత లక్ష్యాలు లేవని మేము అభిప్రాయ పడుతున్నాము

బ్రిటిష్ పార్లమెంటులో విమర్శ

లండన్, నవంబర్ 30: "కొరియామీద ఆటం బాంబుని ప్రయోగించే విషయమై ఆలోచన జరుగుతున్నదని ట్రూమన్ చేసిన ప్రకటనవల్ల చాలా నష్టం కలిగింది ఆ ప్రకటన ఎంతో భయపందించేలాను కలిగించింది ప్రకటనలో పొరబాట్లు కానీ అపవ్యాఖ్యానాలు కానీ ఉంటే బంటికే వైట్‌హౌస్ వివరించాలి" అని బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడు టాస్‌డ్రీబర్ నేడు కామన్సులో విమర్శించాడు

తూయన ఇటీవలనే కొరియా నుంచి తిరిగి వచ్చాడు

"ఫార్మోజాలో ఇప్పుడు ఏర్పడ్డ పరిస్థితుల వల్ల చైనా ఏవిధంగా భావిస్తుందీ అన్న విషయాన్ని అంతా గమనించాలి బలచైనా సమితిలో ప్రవేశించకుండా ఇంకా ఎంత ఆలస్యం చేస్తే, చైనా అంత గట్టిగా మాస్కోతో సంబంధాలు ఏర్పరుచు కుంటుంది పశ్చిమరాజ్యాల సద్భావాన్ని కమ్యూనిస్టు చైనాకు నచ్చచెప్పాలంటే నిరూపించాలంటే ఒకటే మార్గం ఉన్నది. తలమునుపులుగా ఉన్న కొరియా సమస్యలో పడుచు వరకూ వనక్కుతగ్గి, సంధి సంప్రదింపులను ప్రారంభించటమే

కొరియాలో పోరాడుతున్న బ్రిటిష్ సేనలు కొద్దే అయినప్పటికీ ఈ విధంగా జరగాలని మనం పట్టుపట్టాలి" అని అతడు హెచ్చరించాడు

బెల్లంధర

పార్లమెంటులో ముస్లీ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 1 బెల్లం సమృద్ధిగా వున్నరాష్ట్రాలలో జానిసర మణుకుఒకటింటికి 19 రూపాయలుగా భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీకె ఎం ముస్లీ నేడు పార్లమెంటులో ప్రకటించారు

చెరుకుగడకు కూడా ప్రభుత్వం లేవిస్తు మూల్యాన్ని నిరయించింది ఆకనిష మూల్యం రు 1 12 0 అని శ్రీముస్లీ బెల్లడిచేశారు

పంచదారమీద కంట్రోలు వుండకే వుంటుందని శ్రీ ముస్లీ బెల్లడి చేసారు 1948 49 లోగాని, 1949 50 లోగాని ఉత్పత్తిచేసిన 107 పరసెంటు కన్నా ఎక్కువగా ఏ పంచదార ఫ్యాక్టరీ అయినా, ఉత్పత్తి చేస్తే, అట్లా ఎక్కువగా తయారయిన పంచదారను మాత్రం వారు బజారులో కంట్రోలుతో నిమిత్తం లేకుండా అమ్ముకో వచ్చునని ఆయన తెలియ జెప్పారు

ప్రస్తుతం పంచదార ధర ఎక్స్-ఫాక్టరీ మణుకు రూ 28-8 0 అయివున్నది ఇప్పుడు ప్రభుత్వం ఈ ధరను 29-12 0 చేసింది

స్థానికమైన కొన్ని సందర్భాల పురస్కరించుకొని పశ్చిమ యు పి, లో పంచదార ధర మణుకు ఒకటింటికి రు 30 8 0 తూర్పు యు పి లో 32 రూపాయలు, ఉత్తర బీహారులో 31 రూపాయలు, దక్షిణ బీహారులో 33 రూపాయలుగ నిర్ణయించింది.

బెల్లాన్ని తయారు చేయడానికి గాను లైసెన్సులంటూ ఏమీ వుండవని అంతా బెల్లాన్ని తయారు చేయవచ్చునని ప్రభుత్వంవారు నిశ్చయించారు

అమెరికన్ అధికారుల విచారం

వాషింగ్టన్ డిసెంబర్ 1: ప్రస్తుత సమయంలో ప్రెసిడెంట్ ట్రూమన్ ఆటంబాంబు ప్రయోగాన్ని గురించి మాట్లాడినందుకు ఆయన విదేశాంగ సలహాదారులు ఆందోళనపడుతున్నారని చెప్పటానికి మూడవలె కనిపిస్తున్నదని పి టి ఐ—రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు ఆయనప్రసంగంవల్ల, ఆటంబాంబును వాడే అధికారం మెకార్థర్‌కి ఉన్నట్లు అర్థంతీసే అవకాశం ఉండవచ్చున్న పందేహంతో వారు వెంటనే విలేఖరుల గోష్ఠిని ఉన్నవి ఉన్నట్లుగా ప్రకటింపజేశారు

అమెరికనుపత్రికల హెచ్చరిక

న్యూయార్క్, నవంబరు 30: అమెరికాలోని న్యూయార్క్ నగరంలోని డెయిలీ న్యూసుపత్రికలున్నూ డెయిలీ మిర్రరుపత్రికయున్నూ మందు రియామీద బాంబులు వేయుటకు మెకార్థరుకు అధికారములు సంగవలసియున్నదని వ్రాసెను. న్యూయార్కు టైమ్సు పత్రిక యిట్లు వ్రాసెను "వివిధకారణములవలన బట్టి విశ్వరాజ్యసమితి ఉత్తర్వులకు యెగుగ ఘాడకుండానే అమెరికాప్రభుత్వం విధిగా వ్యవహరించవలసిన వచ్చును. కొరియాలోని అమెరికన్ సేవలను శత్రువుల వ్యూహములలో నుండి తప్పించుటకు గత్యంతరము లేదనెడల ఆటంబాంబుప్రయోగాలు విధిగానే యవలెను

డెమోక్రాటు పార్టీకిచెందిన అమెరికన్ సెనెటుసభ్యుడగు కౌలిసుఎఫ్ట్సన్ గతరాత్రి వాషింగ్టనునగరములో మాట్లాడుచు కొరియాలోను మంచూరియాలోను ఆటంబాంబులను వెయ్యడానికి చెందీయక ముందంజ వేయవచ్చునే ఉత్తర్వును జనరల్ మెకార్థరుకు యివ్వవలెను.

ఢిల్లీవర్గాల మౌనం

అట్లీ వాషింగ్టన్ ప్రయాణానికిహర్షం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1: ఆటంబాంబు ఉపయోగించే విషయమై ట్రూమన్ చేసిన ప్రకటనమీద వ్యాఖ్యానించటానికి న్యూఢిల్లీ అధికారవర్గాలు నిరాకరించారు అయితే అట్లీ వాషింగ్టన్ ప్రయాణానికిమాత్రంతంతో హర్షాన్ని వెల్లడించారు ప్రపంచం మరొక యుద్ధాన్ని ఎదుర్కొనబోతున్నది కనుక దానిని నివారించటానికి ఎన్ని ప్రయత్నాలయినా జరగవలసినదేనని వారు చెపుతున్నారు.

లాబీవర్గాలు విదేశవార్తలకు చాల ఆసక్తితో పరిశీలిస్తున్నారు కిందటి యుద్ధం ఆటంబాంబును నిషేధించటంతో తూర్చి అయింది ఇప్పుడు మళ్ళీ ఆటంబాంబును ఉపయోగించటమంటే యుద్ధాన్ని వ్యాపింపచేయట మేనని పార్లమెంటు సభ్యులు చాలామంది అభిప్రాయం వెల్లడించారు ఇప్పుడు కమ్యూనిస్టులది పైచేయిగా ఉన్నది కనుక వారు మిత్రపక్షములకు పైచేయి ఇవ్వటానికి అంగీకరించారనీ అందువల్ల తక్షణం యుద్ధాన్ని విరమించి, సయిన్యోద్యాపన చెప్పటంవల్లనే యుద్ధం వ్యాపించకుండా నివారించటం సాధ్యమవుతుందనీ మరికొందరు చెపుతున్నారు

నేటి సాయంత్రం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో పండితజవహర్లాల్ విదేశాంగ వ్యవహారాలమీద ఒకప్రకటన చేస్తాడనీ, అప్పుడు చర్చ ప్రారంభ మవుతుందనీ తెలుస్తున్నది పరిస్థితులు అయోమయంగా ఉన్నందువల చర్చ వాయిదా వేయాలని సెహ్రూకోరినట్లు తెలుస్తున్నది.

ఎన్ జి రంగాగారు

చెన్నపట్నం, డిసెంబరు 1 అఖిలభారత కాంగ్రెసు కార్యసంఘ సభ్యులు ఎన్ జి రంగాగారు ఇవాళ రేపు మద్రాసులో ఉండి రేపు రాత్రి విమానంలో కాంగ్రెసు కార్యసంఘ సమావేశమునకు హాజరగుటకు ఢిల్లీ వస్తున్నారు

'చైనాకమ్యునిస్టు సేనల ఉపసంహరణ తీర్మానంపై రష్యా వీటో'

లేక్‌సక్సెస్, డిసెంబరు 1 కొరియానుంచి కమ్యూనిస్టు చైనా సేనలన్నిటినీ ఉపసంహరించాలని ఆరురాజ్యాలు భద్రతామండలిలో చేసిన తీర్మానంమీద, రష్యా నేడు 'వీటో' ప్రయోగించింది

కొరియా, మంచూరియా సరిహద్దుల్లో పెకింగ్ ప్రభుత్వం కోరే 'న్యాయసమ్మతమయిన' కోరికలను అంగీకరించే పదతిమీద, చైనా కమ్యూనిస్టు సేలు కొరియానుంచి ఉపసంహరించాలని ఈతీర్మానం ప్రతిపాదించినది

కొరియా, ఫార్మోజాలపై అమెరికా సాయుధ దురాక్రమణ జరిపినందుకు అమెరికాను భద్రతామండలి నిరసించాలనీ, ఆరెండు ప్రాంతాలనుంచీ అమెరికన్ సేనలు వెంటనే నిష్క్రమించాలనీ, కొరియాలో ఉన్న విదేశీసేనలన్నీ కూడా నిష్క్రమించాలనీ, కమ్యూనిస్టు చైనాప్రతినిధి పూ ప్రతిపాదించగా, రష్యా సమర్థించిన తీర్మాన ముసాయిదా పర్యవసానందరికీ పంచిపెట్టబడినది.

అమెరికాపై చైనాఆరోపణ

లండన్, నవంబరు 28 "నవంబరు 20 తేదీమొదలుకుని 25 వ తేదీవరకూ 200 అమెరికన్ విమానాలు కొరియాపరిహద్దులు దాటి 100 మైళ్ల మేరవరకూ ఈశాన్యచైనాలోకి చొచ్చుకునివచ్చి దాడులుజరిపినవి ఈ ఆగడోలలోనూ అని 49 పార్లు దాడిచేసినవి 14 పార్లు బాంబులను వేయటం, ఫిరంగులు కాల్చటంచేసినవి జాబితలవ ఇద్దరు చైనా ప్రజలు మరణించటం, నలుగురు గాయపడటం జరిగింది" అని న్యూచైనా వార్తాసంస్థ నేడు ఆరోపించింది

"అమెరికన్ విమానాలు సంచరించిన ప్రదేశం లియాన్‌యాన్ రాష్ట్రంనుంచి, కిరిన్ రాష్ట్రంలోని యెంగోవరకూ విస్తరించివున్నది నవంబరు 2 వ తేదీన అమెరికన్ విమానాలు యాలూనదిదాటి బందమైళ్లువచ్చినవి. ఆక్యూన్ వగరవీధులపై ఫిరంగికాల్పులు జరపటం, ఒక గైలును విధ్వంసంచేయటం, యాలూ నదిమీద చేపలవాళ్ల పడవలమీద దాడి చేయటం అమెరికన్ విమాన దురాగతాల్లో కొన్ని" అని ఆ వార్తాసంస్థ వివరించింది

అట్లీ వాషింగన్ ప్రయాణం

1-వ పేజీ తరువాయి

నేటి మధ్యాహ్నం కామన్స్ సభ జరుగకుండగా ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటన అందింది ఆ ప్రకటన బ్రిటిషు ప్రభుత్వానికి యెంతో ఆశ్చర్యాన్ని కలిగించినట్లు తెలుస్తున్నది

ఆటంబాంబు ప్రయోగాన్ని గురించి ట్రూమన్ చెప్పిన అంశంమీద పందేహాలు గట్టివల్ల అట్లీ టెలిఫోన్‌లో వాషింగ్టన్‌లోని బ్రిటిషు రాయబారితో మాట్లాడటం జరిగినది ట్రూమన్ ప్రకటనకు లైట్‌హౌస్ ఇచ్చిన వివరణ అప్పటికి ప్రకటించబడినదికనుక ఆ వివరణతో బ్రిటిషు రాయబారి అట్లీకి తెలియజేసినట్లు తెలుస్తున్నది

బ్రిటిష్ ప్రధానికి 100 మంది పార్లమెంటు సభ్యుల లేఖ

లండన్, డిసెంబరు 1 అధ్యక్షుడు ట్రూమన్ ప్రకటన వార్తలు వచ్చిన తరువాతి అమెరికా, బ్రిటన్‌ల మధ్య ఎన్నో టెలిఫోన్ సంభాషణలు, తంతివార్తలు నడచినవి

అణ్వస్త్రం పడవేయడానికి నిర్ణయం తీసుకునే అధికారం జనరల్ మెకార్థర్ కు ఉంటే పక్షంలో కొరియానుండి బ్రిటిష్ సైన్యాలను ఉపసంహరించాలని కోరుతూ పార్లమెంటు లోని 100 మంది కన్జర్వేటివ్ కార్మిక పక్ష సభ్యులు ప్రధాని అట్లీకి ఒక లేఖ పంపారు,

పార్లమెంటులో జరిగిన చర్చలలో చాలమంది సభ్యులు ట్రూమన్ ప్రకటన పట్ల ఆందోళన వెలిబుచ్చారు. లాబీ వర్గాలలో కూడా ఆందోళన అధికంగా ఉన్నది

కామన్సు సభలో చర్చలను సమాప్తం చేస్తూ గతరాత్రి అట్లీ ఇలా చెప్పాడు - చైనాతో సంబంధాలు వెలిబుల్పు కొనడమే కాక, ఇతర ప్రపంచ దేశాలు కూడా చైనాతో సంబంధాలు ఏర్పరచుకునేటట్లు చేయాలని మనం కోరుతున్నాము. పొరుగు దేశాలైన చైనా, కొరియాలు శాంతి పూరుషార్థాలతో మనగలిగేటట్లు చేయడానికి ఆ ప్రాంతంలో పరిస్థితులను చక్కపరచాలి

"ఇక రెండవ సమస్య రష్యాతో సమాధాన పడడం రష్యాతో చర్చలకు అవకాశాలే మైనా లభించినట్లయితే బ్రిటన్ వాటిని త్రోసిపుచ్చదు.

"అట్టి సమావేశంలో చర్చలకు గాను ఒక ఎజెండా తయారు చేయడం జరుగుతున్నది

"రష్యాకూడా మనతో సమాధానపడ డానికి పశ్చిమ దేశాలకు తగినంత బలముండాలనేది సత్యం అందువల్లనే అట్లాంటిక్ సంధి దేశాల రక్షణలను సుదృఢం చేయాలని మనం కోరుతున్నాము.

"అంతేకాక, కామన్వెల్తుల మధ్య సహకారంపై ప్రజాస్వామ్య దేశాలధృతి వ్యాపారపడి ఉన్నది

"తటస్థతకి మన్యా వైనట్యం కలిగిందడానికి ఇతరులు చెప్పే ప్రయత్నాలను మనం ఆరోధించాలి (సభ్యుల హర్షధ్వానాలు)

"యుద్ధరులు ఉన్నత సైన్యాధికారవ్యవస్థ నిర్మించాలని ట్రూమన్ చేసిన ప్రకటన కూడ సంతోషం కలిగించింది."

కొత్త సంవత్సరానికి ఆంధ్రకు కొత్తకాంగ్రెస్‌సంఘం

1-వ పేజీ తరువాయి

గుంటూరులో మీరేమి చేయబోవుచున్నారని ఆంధ్రపత్రిక ప్రతినిధి అడుగగా "శాసనసభల స్వీకరణ-పరిశీలన చేపెదను" అని రాజేగారు చెప్పారు మరిపంచాయితీ ఎన్నికలే పక్రమంగా జరుగలేదను ఆక్షేపణలున్నవి కదా అటేపంగతి ఏమిటని అడుగగా రాజేగారు "గుంటూరులో పంచాయితీ ఎన్నికలు పూర్తయినట్లే పాటిల్ గారు తీర్పునిచ్చి ఉన్నారు అందువల్ల పంచాయితీయెన్నికలు జరుగలేదన్న ఆక్షేపణ చెల్లనేరదు" అని చెప్పారు

మద్రాసులో సక్రమ నామినేషన్లు

ఆగస్టు 13 14 తేదీలలో మద్రాసు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసరు గొట్టుముక్కల వెంకన్న గారి పనుకుయులో జామినేషన్ల శాఖలు చేయబడెను ఆ జామినేషన ఎందుకు ఎంచి బంగారం విక్రయించుకోవడమని అంతర్జాతీయ ద్రవ్యసంధి నిర్మాణంవల్ల ఈ నిష్కర్షమే గనుల మూసి పరిశ్రమల పర్తబడ్డ రెండువందల మంది పనివారిని కి/ ఉ తొలగించారు

1951 ఫిబ్రవరి 1 వ తేదీ పండి లాహోరులో జరిగే అంతర్జాతీయ పత్తి పలహారసంఘ సమావేశంలో 67 దేశాలు, ఎనిమిది అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటాయని తెలుస్తున్నది ఈ సమావేశం పొమ్మిది రోజుల పాటు జరుగుతుంది ముఖ్యంగా తేయాకు బట్టలపోటీపై చర్చలు జరుగుతవి

లిబియారాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు జరపడం ఆదరణపాత్రం కాదనీ, పైగాఆధి లిబియాస్వాతంత్ర్యానికి ప్రతిబంధకం కాగలదనీ బ్రిటిషు తలుస్తున్నట్లు లండన్ నందిపబ్లిచ్చిన ఒక వార్తలోఉన్నది. అందువల్ల రాజ్యాంగ పరిషత్సభ్యులను నియమించడమే బ్రిటన్‌కు వాంఛనీయం లిబియావాసులు కూడా ఎన్నికలకు విరుద్ధంగావున్నారట.

మూస్కోలో నిలవలుండిపోయిన ఇరాక్ ఆస్తులపై చర్చలుజరిపే నిమిత్తం నియుక్తమైన ఇరాక్-సోవియట్ సయుక్తసంఘం ఇంకాసమావేశం జరపవలసివున్నది. పరిహారపు తగాదాల పరిష్కారానికి నియమించిన రెండవసయుక్త సంఘం చర్చలుజరుపుతున్నది. ఇస్పహాన్‌లో 'మార్షల్ లా' రద్దు చేశారు

సిరియా తయారుచేసినఅభివృద్ధి ప్రణాళికలకు అయ్యేవ్యయం 30 కోట్లడాలర్లకు తక్కువగా వుండదని డమాస్కస్‌నుంచి వచ్చినఒకవార్త తెలుపుచున్నది కర్నూలు మాస్కోఎల్ కైరోప్రభుత్వం 10 కోట్లడాలర్లరుణానికి ప్రపంచబ్యాంకును అభ్యర్థించింది.

మరి ఒక సంవత్సరంలో బ్రిటన్‌లో 800 అణ్వస్త్ర బాడిరక్షణ కేంద్రాలు నిర్మించాలని అధికారులు తలుస్తున్నట్లు లండన్ నుండి ఒక గ్లోబ్‌వార్త అణ్వస్త్రాల బాడిలో తీసుకొనవలసిన రక్షణ చర్యలలో ఆకేంద్రాలలో శిక్షణ కల్పిస్తారు చాల నగరాలలో ప్రజా రక్షణ ప్రదర్శనాలు జరుపుతున్నారు

ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటలకు ప్రతి ఒక్కరు శాంతికై ప్రార్థనలు జరపాలని కోరుతూ 12 సంవత్సరాల వయస్సు కలిగిన ఒకబాలిక అమెరికాఅధ్యక్షుడు ట్రూమన్‌కు ఒకలేఖ పంపింది ఆమె కోరికను అధ్యక్షుడు ఆమోదించాడు. దేశంలోని రేడియో కేంద్రాలు కూడా ఆమోదించినవి తత్ఫలితంగా రోజూ మధ్యాహ్నం రేడియో కేంద్రాలు ఒక నిమిషం కార్యక్రమాలు నిలుపుచేసి ప్రార్థనలు చేయమని అభ్యర్థిస్తున్నవి.

ఈసంవత్సరం ఆస్ట్రేలియాలో 1,6,00,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుందని అయితే ఆస్ట్రేలియాకే ఇంకా 80 లక్షల టన్నుల బొగ్గు అవసరం. అందువల్ల ఆస్ట్రేలియా ఇండియానుండి బొగ్గుదిగుమతి చేస్తూనే ఉంటుందని సిడ్నీనుండి ఒక గ్లోబ్ వార్త

లెబనాన్ అధ్యక్షుడు షేక్ బిషారా ఎల్ ఖూరీకుమారుడు షేక్ ఖలీల్ ఎల్ ఖూరీ కానుకగా జనరల్ ఫ్రాంకో ఒక పిస్టల్ పంపాడని చెయిమాట్ నుండి ఒక గ్లోబ్ వార్త ఆపిస్టల్ ప్రత్యేకంగా చేయబడినదట.

ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని న్యూకాలేజీలో పనిచేస్తున్న ప్రొఫెసర్ హెచ్ పి హాబ్జీ ప్రైస్‌కు డిసెంబరు 1 వ తేదీ అంటే రేపటిదినమే ఆ తేదీని కాను మరణించినట్లు ఆయన రెండు పర్యాయాలు కలగజాడ్డు. అది తేదీని ఒకపర్యాయం ఆయనకన్యామోనియా వచ్చింది మరొకసారి విషవాయువు వల్ల ప్రాణాపాయం కలిగింది.

షేక్స్పియర్ గురించి ఒక కొత్త ప్రబంధంపుట్టింది. ఆయన ఒక గూఢచారిగా ఉండేవాడని ఎలిజబెత్ రాణి కాలానికి సంబంధించిన పత్రాలు పరిశోధిస్తున్న జి ఎఫ్. అనే వ్యక్తి చెబుతున్నాడు. 1587 నుండి 1593 వరకు షేక్స్

మిత్రరాజ్యాల సేనలు కొరియాను విడిచిరావు

ట్రూమన్ ఉద్ఘాటన: ఐక్యయూరప్ సేనాధిపత్యం ఏర్పడాలని హెచ్చరిక

వాషింగ్టన్, నవంబరు 30 "మిత్రరాజ్యాల సేనలు కొరియాలో తమ కర్తవ్యాన్ని విడిచిపెట్టిరావు" అని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడిక్కడ పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రకటించాడు.

అమెరికన్ సైన్యాలు కొరియాలో 'దురాక్రమణ'ను అరికట్టటానికి పోరాడుతున్నవనీ, దురాక్రమణ అక్కడ జయాన్ని సంపాదిస్తే, అది ఆసియా, యూరపుమీదుగా అమెరికాఖండాలకు కూడా వ్యాపించ గలదనీ అతడు అమెరికన్లకు హెచ్చరిక చేశాడు

కొరియాలో కమ్యూనిస్టుచైనా జోక్యం వల్ల ఏర్పడ్డ ప్రస్తుత సంక్షోభాన్ని అమెరికా మూడు పద్ధతుల్లో అరికడుతుందని ట్రూమన్ కొల్లడించాడు:

1 దురాక్రమణను అరికట్టటానికి అంతర్జాతీయ పనిచేసేట్లుగా ఐక్యరాజ్య సమితిలో పని చేయటం

2. ఇతర 'స్వతంత్ర' జాతులు తమ రక్షణ బలపరచుకోటానికి కొలనిక సహాయం చేయటం.

3. అమెరికా సైనికశక్తిని అభివృద్ధి చేయటం

స్వతంత్రజాతుల రక్షణలను బలపరిచే విధానాన్ని విస్తరిస్తూ అతడీ కింది అంశాలనుకూడా పొల్లడించాడు.

1. పశ్చిమయూరప్‌లో ఉత్తర అట్లాంటిక్ సంయుక్త సైన్యానికి ఒక సర్వసేనానిని నియమించటానికి సిద్ధం చేయబడ్డది. ఆ సైన్యం పరిధిలో ఉత్తర అట్లాంటిక్ దేశాలు ఉమ్మడివారికి రావటంకోసమే తాను ఇంతవరకూ వేచియున్నాడు.

2. తానుచెప్పేది గట్టిగా మాట్లాడటానికి సైనికసంపత్తిని సంపాదించటంకోసం, అమెరికా తన రక్షణలను ఎక్కువచేయాలి

3. దూరప్రాచ్యంలో మెకార్థర్ ఆధ్వర్యంలో కొరియా కలిగించుకొనడానికి విదేశాంగమంత్రి ఎ-చి-సన్ ప్రయత్నించాడని అందరు రిపబ్లికన్ సెనేటర్లు చేసిన ఆరోపణలు నిరాధారమైనవి.

4. అమెరికా మూడవ ప్రపంచయుద్ధంలో పాల్గొనటానికి ఇష్టపడనందువల్లనే, కొరియా యుద్ధంలో సహాయానికి దేశాలను పంపుతానని మిత్రరాజ్యాలకు చేసిన ప్రతిపాదనను తోసిపుచ్చటం జరిగినది. ఆపరిస్థితులు ఇప్పుడేమీ మారలేదు. ఫార్మోజా నిష్క్రమణ కమ్యూనిస్టులకు ఆ చేతిలో పడకుండా జారిపోకుండా అమెరికా అవలంబిస్తున్న ప్రధానోద్దేశాలలో ఒకటి అని ఒక విలేఖరి అడిగ్గా, మెకార్థర్ అటువంటి పనేమీ చేయలేదని ట్రూమన్ జవాబిచ్చాడు.

స్త్రీలమీద, పిల్లలమీదా బాంబులు వేయరాదని తాను అన్నమాటల ఉద్దేశ్యం శత్రువులు సయినిక లక్ష్యాలమీదనే బాంబులు వేయమనేనా అని ఒక విలేఖరి అడిగ్గా, తాను సయినిక నిపుణుడు కాదని అతడు జవాబిచ్చాడు.

హైదరాబాద్ ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, నవంబరు 30 అత్యాంగెంటు జనరల్ ఆఫీసులోని 500 మంది ఉద్యోగులు పనినుండి తొలగించబడ్డారని కొన్ని సంగతి పత్రికలు ప్రకటించిన వార్తను హైదరాబాదు ప్రభుత్వం ఖండించింది

మూడో ప్రపంచయుద్ధం రాకుండా నివారించటానికి అమెరికా సర్వప్రయత్నాలనూ, చేస్తున్నది. కొరియాయుద్ధం మొదలైన నప్పటి నుంచీ, ఇప్పుడుకూడా, అమెరికా ఆ ఉద్దేశంతోనే పనిచేస్తున్నది అమెరికా తన జాతీయధృఢతకోసం, తనమీద ఉండకలగటం కోసం కొరియాలో పోరాడుతున్నది.

అమెరికన్ ఆయుధనిర్మాణ కార్యక్రమం మరింతగా పడకపోలనీ ఉన్నది యూరపులో ఉత్తర అట్లాంటిక్ సంయుక్తసేనలకు ఏకాధిపత్యం ఏర్పడటం, ఇప్పుడు అన్నీ అంశాలకన్నా అతిముఖ్యం

పాయుధబలాలని పెంచటానికీ, అటం బాంబుల ఉత్పత్తికీ అదనపుధనాన్ని మంజూరు చేయవలసినదని కాంగ్రెస్‌లో కాంగ్రెసు సంకోరతోనున్నాను

మెకార్థర్ యుద్ధ నిర్వహణ విధానాన్ని యూరపియన్ పత్రికలు విమర్శిస్తూ వ్రాసిన వ్రాతలను గురించి ఒక విలేఖరి ప్రశ్నించగా, ట్రూమన్ ఎక్కడలేని కోపాన్ని తెచ్చుకుని మెకార్థర్ పక్షాన పోట్లాడాడు.

"అటువంటి విమర్శలు అమెరికన్ పత్రికల్లో కూడా పడ్డవి. ఒక వ్యక్తి జయిస్తున్నంతసేపూ పత్రికలు అతణ్ణి సమర్థిస్తూ ఉంటవి అతడు కొంచం కిందయి పోగానే అతడి మీద విరుచుకుని పడతవి. మెకార్థర్ కొరియాలో చాలా బాగాపనిచేశాడు ఇప్పుడూ చేస్తునే ఉన్నాడు" అని ట్రూమన్ సమర్థించాడు.

"మీ ఉత్తరువులను మెకార్థర్ ఉల్లంఘించినట్లు చెప్పకుంటున్నారా" అని ఒక విలేఖరి అడిగ్గా, మెకార్థర్ అటువంటి పనేమీ చేయలేదని ట్రూమన్ జవాబిచ్చాడు.

టోకియో నుండి మాక్ ఆర్థర్ ప్రకటన

టోకియో, నవంబరు 30. కొరియా ఉత్తరభాగంలో మరింత లోతుగా పోరాడుతున్నట్లు మాక్ ఆర్థర్ ప్రకటించాడు. ఉత్తర కొరియా సైన్యాలు ఓడిపోయి పారిపోతున్నట్లు కనిపించటం లేదు. ఉత్తర కొరియా సైన్యాలు పశ్చిమ కొస్తాదారుగా ముందుకు వస్తున్నాయి

కమ్యూనిస్టులు పన్నిన చక్రబంధాన్ని ప్రతిఘటించే ఉద్దేశంతో 41 వ రాయల్ బ్రిటిష్ కమాండ్ తొలుత సైన్యాలు అమెరికన్ మెరైన్ సైన్యాలు తీవ్రపోరాటం సాగిస్తున్నాయి. కమ్యూనిస్టులు ఈ ప్రాంతంలో ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు ఆంగ్లో అమెరికన్ బలాలు నేడు తూటారు చెరుకున్నాయి. ఇది అమెరికన్ పరిశీలకేంద్రం తిన్న కమ్యూనిస్టు చుట్టుముట్టినట్లు వార్తలు ప్రబలాయి. ఇప్పటికే ఈ సైన్యాలు ఇప్పుడు చేరాయి కాని కొటోరికి పోయే రోడ్డు అంతా ఆపరోధాలతో నిండివుంది

ఈ యుద్ధంలో శత్రు సైన్యాలు ఎక్కువగా పాతిమారుతున్నట్లు అమెరికన్ పత్రికా సైన్యంతాలూకు ఉద్యోగులు చెబుతున్నారు అమెరికన్ మొదటి పేరెక్ బలాలు ఎట్లా కాదన్నా 8 వేల కమ్యూనిస్టు బలాన్ని కనిపడకుండా నాశనం చేశాయి. జనరల్ మెకార్థర్ తన విమానాలు సహాయంతో శత్రు స్థావరాలపై భీషణ దండయాత్రలు కొనసాగించారు. ప్రస్తుతం కొరియాలో ఎట్లా లేదన్నా 3 లక్షల 50 వేల సయిన్యాన్ని చైనా దించినట్లు వ్యక్తం అవుతున్నది ఈ ప్రతి దండయాత్రలో చైనావారు ఇంతివరకు టాంకులను ఉపయోగించిన జాడలు కనిపించడం లేదు. ఈమూడు రోజుల యుద్ధంలో అమెరికన్ మెరైన్‌లు బాగా దెబ్బతిన్నట్లు, అతివస్తమవకు గురయినట్లు అధికారవర్గాలు అంటున్నారు అసలు యుద్ధం ప్రారంభమైన దగ్గరనుంచీ దక్షిణ కొరియన్ రిపబ్లిక్ సయినికులలో 17127 సైనికులు చనిపోయినట్లున్నారు, 5114 మంది గాయపడ్డట్లున్నారు పేపర్లలో ప్రకటించబడింది.

కమ్యూనిస్టుల మాటు యుద్ధం

కొరియా ఆగ్నేయ భాగంలో కమ్యూనిస్టు సాగిస్తున్న మాటు యుద్ధాన్ని ఏరియలు ద్దామన్న ఉద్దేశంతో అమెరికన్ ద్వితీయ సైన్యం, టర్కిష్ బ్రిగేడ్ పెద్ద ప్రయత్నం చేశాయిగాని, కమ్యూనిస్టుల బలలో పడ్డాయి ఆఖరికి ఎంతో వ్యయప్రయాసలకు లోనై ఒక 1500 మంది అమెరికన్‌లు మాత్రం అవలలోంచి బయటపడి బ్రిటిష్ మిడిల్ సెక్స్ రెజిమెంటు పోరాడుతున్న సురక్షిత ప్రాంతానికి చేరుకోగల్గారు వీరితో పాటు కొంతమంది టర్కీ సైనికులుకూడా ప్రాణం దక్కించుకు బయట పడ్డారు.

దక్షిణ కొరియాలో గెరిల్లా చర్యలు

ఉత్తర కొరియాలో కమ్యూనిస్టులు విజృంభించిన అనంతరం దక్షిణకొరియాలో గెరిల్లా చర్యలు తీవ్రమైనటువంటివి కొరియా హోంమంత్రి వెల్లడిచేశారు. ఈ గెరిలా పీడను వదల్చడంలో పోలీసులకు ప్రజలు తోడ్పడాలని ఆయన ఒక విజ్ఞప్తి కూడా చేశారు.

యుద్ధంలో అమెరికా నష్టాలు

ఒక్క వారంలో కొరియా యుద్ధంలో సైన్యాలు పొందిన నష్టం పూర్వం కన్నా 1 32 ఎక్కువైంది ఈ నష్టాన్ని గూడా కలుపుకుంటే అమెరికా ఇంతవరకు యుద్ధంలో 81028 మందిని కోల్పోయింది ఇందులో 5807 మంది చనిపోయారు మరో 3954 మంది కనిపించడం లేదు. తక్కగా తక్కలు 21114 మంది వారికి ఉండి ఉంటారని అధికారులు లెక్క వేస్తున్నారు.

మూడు రోజుల్లో 35 మైళ్ల పురోగమనం

ఉత్తరకొరియా రంగంలో చైనాసేనల విజృంభణ

టోకియో, నవంబరు 30. కొరియా వాయవ్య భాగంలో మూడు రోజులుగా ఉధృతంగా కొనసాగుతున్న విజృంభణం నేటికి కొంత వేగం తగ్గిన జాడలు కనిపిస్తున్నాయి

ఈ రంగంలో కమ్యూనిస్టు బలాలు కొన్ని కొన్ని ప్రదేశాలలో మూడు రోజుల్లోనూ 35 మైళ్లు తోసుకు ముందుకు వచ్చి ఇప్పుడు వెనకి నుంచి వస్తున్న సరఫరాల కోసం లేచి కూర్చున్నట్లు కన్పిస్తుంది. ఆ సరఫరాలు అందనప్పుడు వారు తిరిగి వారు విజృంభణాన్ని ప్రారంభించవచ్చు

అమెరికా అష్టమ సైన్యం, దానికి కుడి పార్శ్వంలో ఇతర సయిన్యాలు సుంధాన్ ప్రాంతంలో రక్షణ శ్రేణులను నిర్మించుకుంటున్నాయి కమ్యూనిస్టు బలాలను, ప్యాంగ్యాంగ్ మీద పడకుండా అరికట్టడమే పరిలక్ష్యంగా కనిపిస్తున్నది ఈరక్షణ శ్రేణులు ఛోంగ్చాన్ నదికి 20 మైళ్లు దిగువగా, ప్యాంగ్యాంగ్‌కు 30 మైళ్లు ఎగువగా నిర్మితాలు అవుతున్నాయి.

అమెరికన్ ద్వితీయ పదాతి బలమున్నూ, 25వ దివిజన్ సమ్మున్నూ, కుమారికి పశ్చిమంగా కమ్యూనిస్టులతో భీషణ పోరాటాన్ని సాగిస్తున్నాయి కుమారీ కమ్యూనిస్టుల వశమైంది అమెరికన్ అష్టమ సయిన్యానికి ఉత్తర కొరియా తూర్పు భాగంలో పోరాటం సాగిస్తున్న 10వ కోరుకున్నూ మధ్య సంబంధాలు తెగిపోయినాయి. బ్రిటిష్ కామన్‌వెల్త్ 27వ బ్రిగేడ్ తిరోగమన వ్యవహారంలో అతిశాత్యాన్ని ప్రదర్శిస్తున్నది. నిన్నటరోజున మిడిల్ సెక్స్ రెజిమెంటు చోంఛాన్ నదిని శ్రేణుల దక్షిణ పార్శ్వంలో కమ్యూనిస్టులను తలపడ్డది బాంగ్చాన్ వద్ద మిత్రపక్షీయులు కమ్యూనిస్టులు, కొన్ని వేలమంది గెరిలాలు వెల్లువలాగా వచ్చి ఈరాత్రి ముఖంగా మళ్ళీ జనరల్ వాకర్ సైన్యం వెనకట్టుకు తిరిగి కొరియా పశ్చిమ కొస్తా రక్షణల నడుం విరగకొట్టడానికి చూస్తున్నారు. ఇతర కమ్యూనిస్టు సైన్యాలు పశ్చిమ కొస్తామీదుగ ముందుకు వస్తున్నాయి

కమ్యూనిస్టుల పన్నిన చక్రబంధాన్ని ప్రతిఘటించే ఉద్దేశంతో 41 వ రాయల్ బ్రిటిష్ కమాండ్ తొలుత సైన్యాలు అమెరికన్ మెరైన్ సైన్యాలు తీవ్రపోరాటం సాగిస్తున్నాయి. కమ్యూనిస్టులు ఈ ప్రాంతంలో ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు ఆంగ్లో అమెరికన్ బలాలు నేడు తూటారు చెరుకున్నాయి. ఇది అమెరికన్ పరిశీలకేంద్రం తిన్న కమ్యూనిస్టు చుట్టుముట్టినట్లు వార్తలు ప్రబలాయి. ఇప్పటికే ఈ సైన్యాలు ఇప్పుడు చేరాయి కాని కొటోరికి పోయే రోడ్డు అంతా ఆపరోధాలతో నిండివుంది

ఈ యుద్ధంలో శత్రు సైన్యాలు ఎక్కువగా పాతిమారుతున్నట్లు అమెరికన్ పత్రికా సైన్యంతాలూకు ఉద్యోగులు చెబుతున్నారు అమెరికన్ మొదటి పేరెక్ బలాలు ఎట్లా కాదన్నా 8 వేల కమ్యూనిస్టు బలాన్ని కనిపించకుండా నాశనం చేశాయి. జనరల్ మెకార్థర్ తన విమానాలు సహాయంతో శత్రు స్థావరాలపై భీషణ దండయాత్రలు కొనసాగించారు. ప్రస్తుతం కొరియాలో ఎట్లా లేదన్నా 3 లక్షల 50 వేల సయిన్యాన్ని చైనా దించినట్లు వ్యక్తం అవుతున్నది ఈ ప్రతి దండయాత్రలో చైనావారు ఇంతివరకు టాంకులను ఉపయోగించిన జాడలు కనిపించడం లేదు. ఈమూడు రోజుల యుద్ధంలో అమెరికన్ మెరైన్‌లు బాగా దెబ్బతిన్నట్లు, అతివస్తమవకు గురయినట్లు అధికారవర్గాలు అంటున్నారు అసలు యుద్ధం ప్రారంభమైన దగ్గరనుంచీ దక్షిణ కొరియన్ రిపబ్లిక్ సయినికులలో 17127 సైనికులు చనిపోయినట్లున్నారు, 5114 మంది గాయపడ్డట్లున్నారు పేపర్లలో ప్రకటించబడింది.

కమ్యూనిస్టుల మాటు యుద్ధం

కొరియా ఆగ్నేయ భాగంలో కమ్యూనిస్టు సాగిస్తున్న మాటు యుద్ధాన్ని ఏరియలు ద్దామన్న ఉద్దేశంతో అమెరికన్ ద్వితీయ సైన్యం, టర్కిష్ బ్రిగేడ్ పెద్ద ప్రయత్నం చేశాయిగాని, కమ్యూనిస్టుల బలలో పడ్డాయి ఆఖరికి ఎంతో వ్యయప్రయాసలకు లోనై ఒక 1500 మంది అమెరికన్‌లు మాత్రం అవలలోంచి బయటపడి బ్రిటిష్ మిడిల్ సెక్స్ రెజిమెంటు పోరాడుతున్న సురక్షిత ప్రాంతానికి చేరుకోగల్గారు వీరితో పాటు కొంతమంది టర్కీ సైనికులుకూడా ప్రాణం దక్కించుకు బయట పడ్డారు.

దక్షిణ కొరియాలో గెరిల్లా చర్యలు

ఉత్తర కొరియాలో కమ్యూనిస్టులు విజృంభించిన అనంతరం దక్షిణకొరియాలో గెరిల్లా చర్యలు తీవ్రమైనటువంటివి కొరియా హోంమంత్రి వెల్లడిచేశారు. ఈ గెరిలా పీడను వదల్చడంలో పోలీసులకు ప్రజలు తోడ్పడాలని ఆయన ఒక విజ్ఞప్తి కూడా చేశారు.

యుద్ధంలో అమెరికా నష్టాలు

ఒక్క వారంలో కొరియా యుద్ధంలో సైన్యాలు పొందిన నష్టం పూర్వం కన్నా 1 32 ఎక్కువైంది ఈ నష్టాన్ని గూడా కలుపుకుంటే అమెరికా ఇంతివరకు యుద్ధంలో 81028 మందిని కోల్పోయింది ఇందులో 5807 మంది చనిపోయారు మరో 3954 మంది కనిపించడం లేదు. తక్కగా తక్కలు 21114 మంది వారికి ఉండి ఉంటారని అధికారులు లెక్క వేస్తున్నారు.

వచ్చే ఏడు 60 లక్షల టన్నుల ధాన్యంలోటు: స్వయంసమృద్ధి పరిస్థితులు

కాశ పరిశీలనకు ఆహారమంత్రులు

న్యూఢిల్లీ, నవంబరు 30 భారతప్రభుత్వ ఆహార శాఖామంత్రి శ్రీ కె ఎమ్ మున్షీగారి అధ్యక్షతన వివిధ రాష్ట్రాల ఆహార శాఖా మంత్రులూ బొంబాయిలో డిసెంబరు 11, 12 వ తేదీలలో సమావేశమై వచ్చే సంవత్సరానికి చేసుకోవలసిన ఆహార దిగుమతి పంపకపు ఏర్పాట్లు గురించి చర్చిస్తారు

వచ్చే సంవత్సరం దేశ మొత్తంమీద 60 లక్షల టన్నుల ఆహార ధాన్యం లోటు వస్తుందని అంచనా వేయబడింది

ఆహారమంత్రుల సమావేశంలో ఈ క్రింది విషయాలపై చర్చజరుగుతుందని తెలుస్తున్నది:—

ఒకటి, చేతిలోప్రస్తుతం ఎంతధరుకునిలవ వుంది, రెండు వచ్చేసంవత్సరంలో ధాన్య సేకరణ ఎట్లానిర్వహించాలి, మూడు, అధికాహారోత్పత్తికార్యక్రమం; నాలుగు, దిగుమతి కార్యక్రమం, అయిదు, వివిధరాష్ట్రాలకు వచ్చేసంవత్సరం ధాన్యం ఎంతెంత పంపకం చేయవలసిఉంటుంది. రాజస్థాన్, భూటియాలా, తూర్పుపంజాబు సంస్థానాలయూనియను, మధ్యభారత్ లు తప్ప తక్కిన రాష్ట్రాలన్నిటా కూడా వచ్చేసంవత్సరం ధాన్యానికి అంతో ఇంతో కొరతపడిందని తెలుస్తున్నది పరదేశ తుపానులు, వర్షాభావం మొదలైన నానాబిధాల యీతిబాధలవల్ల యీ పరిస్థితి ఘంటలుచాలా దెబ్బతిన్నాయి.

అన్నిపంటలలో పరిపంట ఎక్కువగా దెబ్బతిన్నది వచ్చే సంవత్సరం అన్నిరాష్ట్రాలకంటె బీహారుకు ఎక్కువధాన్యం సరఫరా చేయవలసిఉన్నది తిలకుదాదాపు 24 లక్షల టన్నులధాన్యం కొనవలసిఉంటుందని బీహార్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి తెలియజేసింది. బీహారుతర్వాత, ద్వితీయస్థానాన్ని మద్రాసు రాష్ట్రం ఆక్రమించుకుంటుంది. తిముకు 8 లక్షల 9 లక్షల టన్నుల బియ్యం కొనవలసి వస్తాయని మద్రాసుప్రభుత్వం అంచనా వేసింది. వచ్చే సంవత్సరం అధికాహారోత్పత్తి కార్యక్రమం వల్ల అదనంగా 17 లక్షల టన్నుల ధాన్యం పండుతుందని అంచనా వేయబడింది ఈ సంవత్సరం దేశంలో ఇంతమందు ప్రతిరాష్ట్రంలోనూ తీవ్రతరాధాలు వచ్చి పంటలు నష్టమై పోవటగాని లేక పోతే వచ్చే సంవత్సరం ఇంత కొరత రావలసింది కాదు. బంగ్లాదేశం నుంచి ముందు వాటికి 5 లక్షల టన్నుల బియ్యం దిగుమతి చేసుకోవటానికి కాంట్రాక్టులు వ్రాసుకోటంలో యింది

వర్తమాన సంవత్సరంలో 30 లక్షల టన్నుల ధాన్యం పాలిచుకుని అలాఉండగా అదనంగా మరో 22 లక్షల టన్నుల ధాన్యం దిగుమతి చేయటం అయింది; ముందు వాటికి దిగుమతి చేసే ధాన్యం ఎక్కడా ఎంత ఉంటుందో తెలియదుగాని ఈ సంవత్సరం దిగుమతి చేసిన దానికన్న తక్కువ ఉండదని మాత్రం నిస్సందేహంగా చెప్పరచ్చును వచ్చే సంవత్సరం లక్ష్యం అన్ని ధాన్యాలకంటె బియ్యం ఎక్కువగా దిగుమతి చేయవలసి ఉంటుంది ఇతర దేశంలో ప్రపంచంలో ఏ దేశంలోను గూడా బియ్యం విరివిగా దొరకటం లేదు ఈ కారణం చేత భారత ప్రభుత్వం వచ్చే సంవత్సరం ఈ విషయంలో మామూలు కంటె ఎక్కువగా శ్రమపడ వలసి వస్తుంది

ఈ పంపకం నవంబరు మాసం మధ్య వరకు భారత ప్రభుత్వం రాష్ట్రాలన్నిటికి 25 లక్షల టన్నుల ధాన్యాన్ని సప్లై చేసింది అన్ని రాష్ట్రాలలోకి మద్రాసుకి ఎక్కువ ధాన్యం పంపకం చేయబడింది మద్రాసు రాష్ట్రానికి ఈ సంవత్సరం ఇంతవరకు 5 లక్షల టన్నులపైగా ధాన్యం కేంద్ర ప్రభుత్వం సప్లై చేసింది

బొంబయి సమావేశంపై రాష్ట్రమంత్రి వివరణ

మదరాసు, డిసెంబరు 1 ఈ రాష్ట్రములోని గ్రామ రక్షణ రద్దు చేయు విషయమునూడ ఆహారమంత్రుల సమావేశములో చర్చకు రాగలదనియు, సమావేశానంతరము ఈ విషయమై నిర్ణయం జరుగుతుందనియు ఆహారమంత్రి శ్రీమతి విజ్జోరియా ఇవ్వాళ విలేఖరులతో చెప్పిరి

ఆహారమంత్రి డిసెంబరు 10 తేదీన బయలుదేరి 11, 12 తేదీ బొంబాయిలో జరుగనున్న ఆహారమంత్రుల సమావేశమునకు వెళ్లెదరు

గ్రామములోని లాంఛనప్రాయమైన రక్షణను రద్దు చేయుటకు ప్రజాభిప్రాయము సుముఖముగ వున్నందున ఈ విషయమై వెంటనే ఏదో చర్య తీసుకొనవలసి యున్నదని ఆహారమంత్రి తెలిపిరి

బర్మానుండి ఆహార దిగుమతిగురించి మాట్లాడుచు ఇండియా ప్రభుత్వమువారు నూకలను తెప్పించిన తెప్పించబడ్డవిరి బర్మాలో నూకలు లభ్యమవుతున్నవనే విషయమును కొడవనుగాని బర్మాలో లభ్యమవుతున్న నూకలకంటె పరాయంనూకలు మంచి రకమని కొందరు వర్తకులు చెప్పగ విన్నానని ఆహారమంత్రి చెప్పిరి.

ప్రయివేటు వర్తకులలో పోటీకల్పించుట ఇష్టములేకనూ, ప్రభుత్వస్థాయిలో లాభాదేలు జరిగిన ధర సరసమునవనీ ఇండియా ప్రభుత్వము బర్మానుండి ఆహారము దిగుమతి చేయుటకు వ్యక్తులకు బహుశా ఇండియా ప్రభుత్వము అనుమతి ఇచ్చుట లేదనికూడ శ్రీమతి విజ్జోరియా తెలిపిరి.

టర్కీకి రష్యామందలింపు

లండను, నవంబర్ 30 రష్యాకు ప్రతికూలముగా యితర రాజ్యాలతో కలిసి సైనిక సహాయ సంబంధమైన ఒప్పందములను టర్కీ ప్రభుత్వము వ్రాసికొనుట/ఎంతమాత్రము కూడదని ముంగుగా టర్కీని రష్యా మందలిస్తూ వ్రాసినదని తెలియుచున్నది టర్కీయొక్క ఆయుధబలమును వృద్ధిచేయుటకై అమెరికను యుద్ధనౌకలను పెక్కింటిని టర్కీకి యిచ్చుటకు ఇటీవల అమెరికా ప్రభుత్వము ప్రయత్నము సాగించినది అందుకు గాను టర్కీని యీక్రింది రీతిగా రష్యా మందలించినది

ఇండియా - పవవైనా ప్రతినిధుల సమావేశం

లేక్‌సక్సెస్, నవంబర్ 30 భద్రతామండలిలో కమ్యూనిస్టు చైనాప్రతినిధి టూచాన్ చెపు వాల్డార్ఫ్ ఎస్టోరియా హోటల్‌లో భారత ప్రతినిధి బి ఎన్ రావుకు కలుసుకుంటాడు.

సర్దార్ పటేలుతో తూ పంజాబు కాంగ్రెస్ నాయకుల గోష్ఠి

న్యూఢిల్లీ, నవంబరు 30: తూ. పంజాబు ముఖ్యమంత్రి శ్రీ గోపీచంద్ భార్గవగారు తూ పంజాబు కాంగ్రెస్ సంఘ అధ్యక్షుడు, కార్యదర్శులతోసహా ఉపప్రధాని సర్దార్ పటేలుగారిని నేటి మధ్యాహ్నం కలిసికొని దాదాపు ఒకగంటసేపు సంభాషించిరి నేటి సాయంకాలము శ్రీ భార్గవగారు కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌గారిని గూడా కలిసికొని మాట్లాడిరి

లక్నోలో శ్రీ తిరుమలరావుగారు

లక్నో, నవంబరు 30 చెరుకుగడసంఘ కార్యవర్గసభలోను, కేంద్రదక్కార కమిటీ 'సాంకేతిక' సంఘ సభలోను పాల్గొనుటకు గాను భారత ప్రభుత్వ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ తిరుమలరావుగారు ఢిల్లీ నుండి నేడు లక్నోకు చ్చిరి శ్రీ తిరుమలరావుగారు కేంద్ర దక్కార సంఘ సాంకేతిక సంఘ అధ్యక్షులు శ్రీ రావుగారు మూడురోజులు ప్రభుత్వభవనములో బస చేసెదరు నేడు శ్రీ తిరుమలరావుగారు చెరుకుగడ సంఘ కార్యవర్గ సభ్యులతోను, రాష్ట్రీయ ప్రభుత్వాధికారులతోను సమాలోచనలు జరిపిరి

అఖిలభారత పశుప్రదర్శనం

న్యూఢిల్లీ, నవంబరు 29 అఖిలభారత పశుప్రదర్శనం హిసార్‌లో ఫిబ్రవరి 26 నుంచి మార్చి 8 వ తేదీవరకు జరుగుతుందని అధికార రీత్యా ప్రకటించబడింది శ్రీ ఎమ్ మున్షీగారు ప్రారంభోత్సవం చేస్తారు, డా॥ రాజేంద్రప్రసాద్ గారు బహుమానాలు పంచిపెడతారు

ప్రభుత్వోద్యోగులు

మదరాసు రాష్ట్రగజిటెడు ఉద్యోగుల సంఘంవారు, సెక్రటేరియటు సంఘంవారు సమిష్టిగా చేసి, 1950 ఏప్రిల్ 1 తేదీ నుండి కరవుభత్యాలు ప్రతి ఎకానికి ఒకటికి రూ 15 అదనంగా యిస్తించాలని ప్రభుత్వంవారిని కోరుచు తీర్మానించిరి శ్రీ కన్నంతుట్టిమీనన్‌గారు ఎత్తు అధ్యక్షత వహించిరి

రు 10,000/- బహుమతి.

అధిక మృతసర్‌లో బంగారు తులం రు, 30-0

ఆక్రమణ ఈ రోజుకాలమాయాలు అబద్ధమని రుజువు చేసినవారికి ప్రారంభమైన 10,000/-ల బహుమతి యివ్వబడును

కాంతిశిలల తీవ్రంగా వాదించారు పట్టలవర్తకులు శ్రీ ఎల్ ముస్సీరాం వ్రాసినది: "మీరు పంపిన 12 తులాల అక్రమణదారులను తీరు ప్రజలకు గొప్ప మహోపకారం గావించారు ఇరుగు ఉపాధికాధికారులు ఎంతో పొగుడుతుంటే కడవాత అర్థరాత్రి యింకా పంపుతామ" మా గ్రామస్థులని వర్తకుల్ సంఘాధ్యక్షుడు శ్రీ తిరుమలరావు గీయము దీనివి కరగింది నిజమైన బంగారంవలె నగ చెప్పాడు అంతేకాక ఈ బిల్లువికి నిజమైన బంగారానికి ఎంత తెలివిగల నగల వర్తకుడు సంఘానికి నివేదించాలని జరిగిన స్ట్రైక్‌టులో వ్యాప్తిపరచడానికిగాను తులం రు 30-0 లకు సమకూడా ప్రభుత్వం అంగీకరించింది ఇ 6 తులం రు 15 ఇ 12 తులాలు రు 28/- ఇ ఉచితంగా 2 బొంబాయి ప్యాషను ఉంగరాలు ఒక జత చెవుల కమ్మలు ఒక జత ప్యాషను ఉంగరాలు 2 జతల గాజులు, ఎవరో వచ్చకపోతే తప్పు వారమనుకోవలసినదుగా వున్న గ్రామ పేరు (A P M) భావాలు లేవు తులు యీ వర్తకుడు తీసుకోటే ఎక్కువ మేమా

విజయవాడలో ప్రముఖ కమ్యూనిస్టు కాల్చివేత

దుండగులు, పోలీసుల మధ్య తుపాకీ కాల్పులు

విజయవాడ, డిసెంబరు 1: ఈ వేళ ఉదయం ఈ పట్టణ పరిధులలో పోలీసులతో తలుపుడేసి ఇద్దరు ప్రముఖ కమ్యూనిస్టులు తుపాకీ కాల్పులకు ఆహుతి అయినారు.

గన్నవరం తాలూకా కమ్యూనిస్టు వశ నాయకుడు కొట్రగడ్డ చిన్నాంక్ట్రాయుడు, కడియాల వారాయణరావు అనే ఈ యిద్దరు కమ్యూనిస్టులు ఈ పట్టణ పరిధులలోని ముత్యాలపాడులో దాగివున్నట్లు వర్తమానం రాగా, పి జి పింటో, డి యస్. పి. (కృష్ణ) ఇతర అధికారులతోనూ, కొంత పాయుధ పోలీసు సిబ్బందితోనూ ఆ ప్రాంతంపై దాడి జరిగెను. పోలీసులు తమను చుట్టు ముట్టారని తెలియగానే ఈ కమ్యూనిస్టులు తొమువున్న ఇంటితలుపులు బిగించివేసి, పోలీసులపై తుపాకులు ప్రేల్చారు. పోలీసులు కూడా తుపాకులనుపయోగించారు. తత్ఫలితంగా వీరిద్దరూ మృతి పొందారు.

దేవాజీ గూడెంలో ఇద్దరి హత్య, కాటూరు పోంగాడ్డు హత్య, ఇతర ఆశేర దోమ్మి కేసులలో పంబంధమున్న వీరిద్దరి కోసమూ పోలీసువారు గడచిన 3 పిండ్ల నుంచీ వెతుకు తున్నారు

అగడ తేలప్రోలు గ్రామంలో పోలీసుల చేతిలో యింకు మించుగా చిక్కి, చివరి ఘడియల్లో పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు, గ్రామస్థులపైన తుపాకులు కాల్చి తప్పించుకు పారిపోయిన కమ్యూనిస్టు, ఇప్పటి ఈ వెంకట్రాయుడే!

కమ్యూనిస్టులను కాల్చిన యీ యింటిలో రెండు డి. బి. బి. ఎల్, ఒక ఎస్ బి బి. ఎల్, తుపాకులు, కొన్ని పార్టీ పత్రాలు దొరికినట్లు తెలుస్తోంది (యు పి బి)

ముగ్గురు కమ్యూనిస్టుల అరెస్టు

మానుకోట, నవంబరు 30: మానుకోట తాలూకాకు చెందిన గుడూరు గ్రామంలో ఒకకమ్యూనిస్టుపార్టీ అర్గనైజరును మరిఇద్దరు కోయ, లంబాడీ మనుషులను డి. ఇ. యస్ పి, శ్రీనివాసరావుగారు అరెసుచేశారు. పార్టీ అర్గనైజరు వద్ద ఒకతుపాకీ మరికొంత మామూలు దొరికినది వీరికాక్టి కూడెంగ్రామంలో వీరిద్దరు అనేవడ్డెరను ఎవరో సుంటాలు హత్యచేసి వారు కత్తిమను మానకోటకు తీసుకొని వచ్చివారు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు (స్వ వి)

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 1:

బంగారు - బండి నేట తు ధ్యాన్న ● 1 గంటకు నవరసు 1-8 ఎడ్వర్డ్ బొమ్మ పేల్చుటాన్సుతో సహా రు. 75 12-0 పెట్టాలు బంగారు తులం 110 8 0 మామూలు బంగారు 108 8 0 పసుపుండి తులం 100 8 (రెడీ) 185-0-0 పండి తులం 1-8 1-14 6 ●

వేరుసెనగ. (531 కొ 1-8 ఎక్స్ కోస్తాగిడ్డంగులు (పెంపీన్ - పేల్చుటాన్సుతో సహా) కొత్తది రు. 194-0-0

వేరుసెనగనూనె ఎక్స్ పెల్లర్ (ఎవరేజ) విలో 3% యఫ్ యఫ్ ఎ.

నవంబరు	రూ	411, 412
డిసెంబరు 15 ఆలవరి	రు	400-0-0
డిసెంబరు	రు	392-0-0
జనవరి	రు	389, 390

పొగాకుగూనె (37½ పౌన్లుల డబ్బా) ఎగుమతి క్వాలిటీ రు 41. 12 9, 42 0 9

ఆముదం

500 పౌన్లుల లాటు ఒకటి

"నరసరావు పేట"	రు	880, 892
"తిరువళ్లూరు"	రు	870, 875

'సేరస్థుల జాతుల చట్టం రద్దు చేయాలి'

భారతప్రభుత్వానికి పరిశీలనసంఘ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 30: సేరస్థ

రాష్ట్రవార్తలు

కార్పొరేషను

ఉపకారములో గ్రామీణ ప్రాంతాలందు ప్రజాసౌకర్యముల కొరకు, పారీవారూ రక్షణల చొప్పున సం॥ వరకు గ్రామాంతర్గమ్ముని కార్పొరేషను కొరకు మదరాసు ప్రభుత్వంవారు ప్రస్తుతం యివ్వలేమన్నారు

కార్పొరేషను వారు మురికివాడలు మరమ్మత్తుకు రూ 10 ల, అద్దెయిండ్లు కట్టుటకు రూ. 10 ల, వీధుల మరమ్మత్తుకు రూ 10 ల, మొత్తం 30 లక్షల ఇంకుపెన్సు కంపెనీలందు, క్యాంపులందు 20 సం॥ ఋణము 4½% బడ్డీపై చేయదలచి ప్రభుత్వంవారి అనుమతికోరిరి. కౌన్సిలు ఆమోదంపై మూడుదఫాలుగా ఋణం చేసి, ఆవలకే వినియోగించాలను మరకుపై, ఋణం చేయుటకు ప్రభుత్వంవారు రంగీకరించిరి

సిద్ధముగనున్న వి

1 యస్ ఎస్ యల్ సి తెలుగు టెక్స్టు ఎక్జామినర్ 64 పేజీలు వెల 0-10-0

సారల్ సైన్సు ప్రశ్నోత్తర పేజీలు వెల 0-10-0

శ్రీనివాస పబ్లిషింగ్ హౌస్, రాజమండ్రి

ప్రకటన

ఈస్టు ఇండియన్ MA No. 0001

సుద్దు ఇకాబాయిన్ Filled gold stainless steel back, 15 Jewels, as Rs. 900

కలకత్తా గ్రు

నుండి 8537 బాయిన్ వ 559) హా కెంట్రా పెన్



Popular PRICES

అందమైన స్వీ పనితనము గల్గి ప్రతి ఆక్రోగదియారం. మీ డబ్బుకు శ్రేష్ఠమైన ప్రతి వస్తువు యిస్తుంది. గొప్ప స్థయితంగల గలది, నిర్దుష్టంగా పైం చూపుతుంది

Trust ఈస్టు it's Tested

Guaranteed three years

ASSOCIATED WATCH CO LTD.

P O BOX 3157, BOMBAY

BYNIN AMARA



బైనిన్ అమారా

మీరుక్షీణించి యున్నప్పుడు బలము నిచ్చును. ఉన్మాదకరమగు పానీయములకు బోయిన మీమనుషులు బైనిన్ అమారా ఒకపాలి పానీయ మైనా త్రాగినట్లయిన బలము నిచ్చును.

ఇది శరీరాంతర్భాగములకు పుష్టి నిచ్చి యున్నతోత్సాహమును కలిగించి శక్తిని చేకూర్చును

ఇది పరమాంతర అవయవములకు మరమత్తులను కలుగజేసి శరీరమునకంతకు మాత్రమే కాక మనస్సుకును ఇచ్చును. బలహీనులగు స్త్రీపురుషులకు కృతజ్ఞతతోనూ బేక ఉత్సాహముతోనూ కృషిచేయుచున్నప్పుడూ బేక ఉత్సాహముతో కృషిచేయుచున్నప్పుడూ.

బైనిన్ ఇమారా మంచి టానిక్.

Allenbury's

అలెన్‌బరీస్ పాల కొమరము.

అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.

(ఇంగ్లండులో స్థాపించబడినది)

క్లయివ్ బిల్డింగ్స్, కలకత్తా.

కమిషరియేట్ బిల్డింగ్స్, హార్నబీ రోడ్డు బొంబాయి

అద్వితీయమైన, అసలైన

HINDOO

హిందూ

దీర్ఘకాలం మన్నే ఉత్తమ పోళ

ప్రసిద్ధమైన 'కవర్లీ' & గోల్డ్ బింగ్ పౌడర్ల ఉత్పత్తి దార్లచే చేయబడినది

MACNIVEN AND CAMERON LTD.

BIRMINGHAM ENGLAND

No. 1 HINDOO

ఏజెంట్లు డి పిరియంటల్ మర్కెంటైల్ ఏజెన్సీ, 99-ఏ- ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు.

ఎజయవాడ

ఈ పట్టణ అగ్నిపులత్రియ సంఘం తన 38-వ వెదనింగు వీరాభాగ్యయ్యగారి అధ్యక్షతను పదవ పేరైమైనారు ఈ సంఘమ్ము మూడ్యాన ఒకమహాపథిగనుపరుపు విశ్వనాథపురము. పెదపింగు జాగేశ్వరరావుగార్లు పాంచడమైనదు గా, కంజాల అత్యుగ్రస్వాచిబుకున్నారు. ధ్యక్షుడుగా, పదపడుటకు పెంకార్యక్రమాలను పెంకటేశ్వరరావుగార్లు శంగ్రాలు ప్రచారం లుగా, మరి 16 మంది నిమేధిందదానికి కల ఆహ్వానసంఘాన్ని లుకోరాలని అమెరికా కృష్ణాజిల్లాకు వస్తున్నది.

నట్ మూర్ కమ్యూనిస్టులు రహస్యంగా పని పత్సరమ ప్రవేశించవచ్చునే అనుమానం గారిస్ అమెరికాకు ఉన్నది. (గ్లోబ్)

నైబుతి ఆఫ్రికా భవితవ్యం

ధర్మకర్తృత్వ సంఘంలో తీర్మానాల ప్రతిపాదన

లేక్‌సక్సెస్, నవంబరు 29 ప్రస్తుతం దక్షిణాఫ్రికా ప్రభుత్వ పరిపాలన క్రింద ఉన్న మాజీ జర్మన్ వలస నైబుతి ఆఫ్రికా భవితవ్యం పై బహ్యరాజ్య సమితిలో తిరిగి తీవ్రోపాన చర్చలు జరిగినవి. ఈ విషయంపై సమితిలో ఇప్పటికి అయిదు సంవత్సరాలుగా చర్చలు జరుగుతున్నవి.

నైబుతి ఆఫ్రికాను అంతర్జాతీయ ప్రతిపత్తిపై అంతర్జాతీయ న్యాయస్థానం వలె బుచ్చిన అభిప్రాయంపై ధర్మకర్తృత్వ సంఘం నేడు చర్చ ప్రారంభించింది

అంతర్జాతీయ ధర్మకర్తృత్వాధికారం క్రింద నైబుతి ఆఫ్రికాను ఉంచడానికి, అక్కడి వ్యవహారాలపై నివేదికలు సంపిందదానికి దక్షిణాఫ్రికా విరాకరిస్తున్నది.

నైబుతి ఆఫ్రికా మాండేటరీ ప్రాంతమని, స్వతంత్రించి అప్రతిపత్తిని మార్పుచేసే అధికారం దక్షిణాఫ్రికాకు లేదనీ అంతర్జాతీయ న్యాయస్థానం నిర్ణయించింది. ఆ ప్రాంతాన్ని సమితి ధర్మకర్తృత్వాధికారం క్రింద ఉంచవలసిన అవసరంలేదని మూడా న్యాయస్థానం సూచించింది కర్తవ్యపేక్షాధికారం సమితికున్నదనీ, దక్షిణాఫ్రికా సమితికి నివేదికలు సమర్పించాలనీ ఆ న్యాయస్థానం నిర్ణయించింది.

అంతర్జాతీయ న్యాయస్థానం నిర్ణయాలను అనుసరించాలని కోరుతూ సూర్యగుప్తుల ప్రసంగించిన తరువాత ధర్మకర్తృత్వ సంఘ సమావేశానికి రేపటి వరకు వాయిదా పడింది

నైబుతి ఆఫ్రికా భవితవ్యం విషయంలో ఇండియా ఇండోనీషియా, ఫిలిప్పీన్సు దేశాలు ఈ రోజున రెండు తీర్మానాలు ప్రతిపాదించినవి

1947 నుండి 1950 వరకు నైబుతి ఆఫ్రికాలో తీసుకున్న చర్యలను తెలియవరుస్తూ దక్షిణాఫ్రికా నివేదికలు సమర్పించాలనీ, వార్షిక నివేదికలు, విన్నపాల పరిశీలనకు ఒక శాశ్వతమైన సంఘం నియమించాలనీ, అది జనరల్ అసెంబ్లీ క్రిందపని చేస్తుందనీ మొదటి తీర్మానంలో ఉన్నది.

ఆ ప్రాంతాన్ని ధర్మకర్తృత్వాధికారం క్రింద ఉంచాలని రెండవ తీర్మానం సూచిస్తున్నది

మరొక తీర్మానంకూడా ధర్మకర్తృత్వ సంఘంలో ప్రతిపాదించబడినది.

అంతర్జాతీయ న్యాయస్థానం నిర్ణయాలపై దక్షిణాఫ్రికాతో చర్చలు జరిపే నిమిత్తం నల్గురు ఎం పెలాన్, ట్రీగ్వెలీ, ఖాన్ బహదూర్ రాసూరుని వంటి ప్రముఖులతో ఒక సంఘం నియమించాలని సూచిస్తూ మెక్సికో ఒక తీర్మానం ప్రవేశపెట్టవచ్చునని తెలుస్తున్నది. అమెరికా, బ్రాజీలు కూడా దానిని బలపరచవచ్చును.

రష్యా సైనికవ్యయం

లేక్‌సక్సెస్, నవంబరు 29: "ఏ దేశం యుద్ధానికి ఎక్కువ ఖర్చు పెడుతున్నది అన్న విషయాన్ని నిర్ణయించటానికి దాని జాతీయ ఆదాయంలో యుద్ధవ్యయం ఎన్నో వంతు అన్న అంశాన్ని మాత్రమే పరిశీలించాలి ఈ లెక్కన రష్యా ఆదాయంలో 100 కి 15 వంతులను ఖర్చు పెడుతున్న బ్రిటిషు యూనియన్ అన్నదేశాలకన్నా యుద్ధానంతరాలు ఖర్చు పెడుతున్నదని చెప్పాలి" అని సమితి ఆర్థిక కమిటీలో బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ ఖ్రూ వాదించాడు.

బ్రిటిషు ఆదాయంలో మూడికి ఒక వంతులు, అమెరికా, ఫ్రాన్సులు 6 వంతులు మాత్రమే ఖర్చు పెడుతున్నవని అతడు అన్నాడు.

రష్యాను అందరికన్నా పెద్దసయిన్యం ఉన్నదనీ, అదివిరుద్యోగ సమస్యనివారణ కేనని అన్నాడు.

జమీందారులకు నష్టపరిహారం

మదరాసు, జమీందారీ రద్దుచటమునందు అవిభక్తపు జమీందారీలు, విభక్తపు జమీందారీల విషయమున స్వంతదారులకు, పెంటెనెన్సు హోల్డరులకు, వారికి ఋణదాతలకు, నష్టపరిహారం యిచ్చేవిధానం తెల్పుచు, చట్టంలో 67-44 సెక్షనుల ప్రకారం నియమించబడిన మదరాసు ప్రభుత్వంవారు నవంబరు 27 తేదీ గజటులో ప్రకటించిరి

పశ్చిమ న్యూగినీ ఇండోనీషియా

ప్రతిపాదన

నవంబరు 29 పశ్చిమ న్యూగినీపై ఆధిపత్యాధికారం వత్తంచేసే పక్షంలో సంవత్సరాల పర్యంతం డచ్చివారు కడ అధికారంలో నిలచి ఉండవచ్చునని ఇండోనీషియా హాలండుకు సూచించినట ఈ ప్రతిపాదనను కూడా ఆస్ట్రేలియా తీవ్రంగా ప్రతిఘటించవచ్చు (గ్లోబ్)

17 గురితో ప్రతినిధివర్గం పంపుటకు ఇండోనీషియా నిర్ణయం

జకార్తా, నవంబరు 28: పశ్చిమ న్యూగినీ భవిష్యత్తుపై హేగ్‌లో జరుగనున్న సమావేశమునకు, 17 గురితో ఒకప్రతినిధివర్గాన్ని పంపుటకు ఇండోనీషియా ప్రభుత్వం నిశ్చయించింది. ఈ ప్రతినిధి వర్గానికి, విదేశాంతర మంత్రి మహమ్మద్ రోయం నాయకుడుగా ఉంటాడు. ఆరోగ్యశాఖామంత్రి, వాణిజ్యశాఖామంత్రి, మాజీ ఇండోనీషియా సమస్య సెక్రటరీ జనరల్ ప్రభృతులు యిందులో ప్రతినిధులుగా ఉంటారు ఈ ప్రతినిధి వర్గం రేపే హాలండుకు బయలుదేరుతుంది.

హాలెండు ఇండోనీషియా ఒడంబడికలు

హేగ్, నవంబరు 29: హాలెండూ ఇండోనీషియా ఇకమీద యూనియన్‌లోని ఏదేశం తోనైనా విడివిడిగా రాయబారాలు జరిపి ప్రత్యేకంగా ఒడంబడికలు చేసుకోవచ్చును, ఉభయులేకూడా కాలానుసారం మరి ఒకటి లాగే సంయుక్తంగా ఒడంబడికలు చేసుకోడానికి కూడా అభ్యంతరం ఉండదు" అని డచ్చి ఇండోనీషియా ప్రభుత్వాల మంత్రులు 8 రోజులపాటు ఆర్థిక వ్యాపార విషయాలపై సంప్రతింపులు జరిపిన అనంతరం నేడు ప్రకటన చేశారు

సమావేశంలో ఈక్రింది విషయాలపై సమాధానం కుదిరినవని మంత్రులు ప్రకటించారు:-

1. హాలెండుకు ఇండోనీషియాకు మధ్య ఒక సంవత్సరకాలంపాటు వర్తించే వ్యాపార ఒడంబడిక ఒకటి జరిగింది; ఈ ఒడంబడిక క్రింద హాలెండు ఇండోనీషియాకు 83 కోట్ల గిల్డర్ల విలువచేసే సరుకు ఎగుమతి చేస్తుంది, ఇండోనీషియా హాలెండుకు 48 కోట్లగిల్డర్ల విలువచేసే సరుకు దిగుమతి చేస్తుంది

2 ఇండోనీషియాకు హాలెండు ఇదివరలో 30 కోట్ల గిల్డర్ల ఋణం ఇచ్చింది. ఈ ఋణం తీర్చాడానికి గడువును 1951 జూలై 1 నుంచి 1952 జనవరి 1 కి పొడిగించడమైనది

3 ఇండోనీషియాలో పనిచేసే రిటైరు అయిన డచ్చిఉద్యోగులకు పింఛన్లు ఇచ్చే విషయమై కొన్ని కొత్తనియమ నిబంధనలను ఏర్పాటుచేయటం అయింది.

4 డచ్చివైనిక రాయబారవర్గం ఇంకా 8 నెల్లపాటు ఇండోనీషియాలో ఉండి ఇండోనీషియా సైన్యనిర్మాణ కార్యక్రమాలపలో తోడ్పడుతుంది. కర్చనీయాంశాలు ప్రజాకీయలోని విషయాలన్నిటిమీద అమూలాగ్రంగా సంప్రతింపులు జరపటం అయిందనీ చర్చించిన విషయాలన్నిటిమీద సమాధానం కుదిరిందనీ, ప్రకటనలో పల్లవించబడింది

(ఫ్రెడ్‌పుడ్స్ భాషాలో ఇన్వెస్టిగేటు ఋణాన్ని ఏవిధంగా పంపకం చేసుకోవాలి అన్న విషయం, ఆంగ్లో డచ్చి ఒడంబడిక ఫలితంగా గిల్డర్ మారకమురేటులో వచ్చిన మార్పు తత్ఫలమును పురస్కరించుకొని ఉభయులమధ్య నిర్వర్తి లావాదేవీలు మొదలైన విషయాలమీద కూడా సమాధానం కుదిరింది

పశ్చిమ న్యూగినీ సమస్యను చర్చించడానికి హోమవారం నాడు మరో ప్రత్యేక సమావేశం జరుగుతుంది

పోర్చుగల్ నుంచి భారతీయ రాయబారి బదిలీ

బొంబాయి, నవంబరు 29. పోర్చుగల్‌లోని భారతీయ రాయబారి పి. ఏ మీనన్ కోస్టారికాకు బదిలీ చేయబడినట్లు తెలుస్తున్నది పోర్చుగల్‌కు మళ్లీ ఇంకో రాయబారిని నియమించే ఉద్దేశం భారత ప్రభుత్వానికి లేదనికూడా తెలుస్తున్నది.

గోవా ప్రజల యూనైటెడ్ ఫ్రంట్ కార్యదర్శి బాబన్ దేశాయిగారు ఈ విషయమై నేడు విస్తరంగా వ్యాఖ్యానం చేశారు:

"ఇండియాపట్ల పోర్చుగీసు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం అసంతృప్తికరంగా ఉన్నదని చూపటానికి భారత ప్రభుత్వం తన రాయబారిని బదిలీ చేసింది. భారత ప్రభుత్వం ఢిల్లీలోని పోర్చుగీసు ప్రతినిధిని సస్పెండ్ చేయాలని కూడా ఆయన విజ్ఞప్తిచేశాడు.

ఢిల్లీ పత్రికావిలేఖరికి ఫ్రెంచి ప్రభుత్వ ఉద్వాసన

లండన్, నవంబరు 29: ఢిల్లీలోని 'హిందూస్థాన్ టైమ్స్' పత్రికా విలేఖరిగా ఉంటున్న సంతర టైయిన ఈజక్ సాయం కాలం యిక్కడికి వచ్చాడు ఫ్రెంచి ప్రభుత్వం ఉత్తర్వుపై ఫ్రాన్సునుంచి ఆయనకు ఉద్వాసన చెప్పారు బ్రిటిషు రాయబారి తొగాని, భారత రాయబారితో గాని సంప్రదించకుండా తన్ను అడ్డు పెట్టారనీ తనపైన వేర్వేరు నేరారోపణలేమీ లేవనీ ఆయన చెప్పాడు.

ఈ ఉద్వాసనను తిరగదోడి పత్రికా స్వాతంత్ర్యాన్ని, విలేఖర స్వాతంత్ర్యాన్ని కాపాడడానికి పోరాడి తీరుతానని కూడా ఆయన అన్నాడు.

నిష్కృష్టమైన వైద్యవిధానం: పరిశోధనా వశ్యకత

ఉత్తరప్రదేశ్ మంత్రి ఉద్బోధ

జవారస్, నవంబరు 29: అలోపతీ భారతీయ ఉభయ వైద్యపద్ధతుల ఆధారంతో మరొక నిష్కృష్టమైన, నిర్దుష్టమైన వైద్యపద్ధతిని అమలుకు తేవలసిన ఆవశ్యకతయు ఏ ఆరోగ్యమంత్రి చంద్రభాను గుప్తగారు జవారస్ విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఆయుర్వేద కళాశాల వార్షికోత్సవాల సందర్భంలో ఇటీవల గావించిన ఉపన్యాసమందు వివరించడం చేశాడు.

ఆరోగ్యంవల్ల స్వయంగా కాలేజరగుచున్న ఆయన ఉపన్యాసం సభలో యస్ పి పాండేగారు చదివారు.

అభ్యుదయమార్గం పట్టి, నవీన పరిశోధనలకు నూడా అంగుళో ప్రవేశం కల్పించి తేనేగాని ఆయుర్వేద వైద్యాన్ని వృద్ధిచేయడానికి వీల్లేదని గుప్తాగారి అభిప్రాయం అయితే, ఆయుర్వేద వైద్యంలోనూ శస్త్రచికిత్సల్లో గూడా అమూల్య మని పించే అనేకమందులు లేకపోలేదనిన్ని ఆయన చెప్పాడు

ఆయుర్వేదం మొదలైన ఇంకా ఈ లాటి వైద్యాలకు తగిన దోహదమిచ్చి వీలైన అభివృద్ధి వాటిలో తేవడానికి సాధ్యమైనంతా ప్రయత్నించడం ప్రభుత్వ సంకల్పమని ఆయన పేర్కొన్నాడు.

మణిముత్తార్ ప్రాజక్టుకు శంఖుస్థాపన

శ్రీ యం. భక్తవత్సలంగారిచే

మెంగాళి, నవంబరు 30: పబ్లిక్ వర్కుల మంత్రి శ్రీ యం భక్తవత్సలం నిన్న తిరునెల్వేలిజిల్లా కలడీ వద్ద పమిరాబరణ మణిముత్తార్ ప్రాజక్టుకు శంఖుస్థాపన చేయడం ఈ స్కీము 1945 నుండి అమలులో వున్నదనీ అయితే అప్పటి ప్రభుత్వము పెట్టుబడి మీద గిట్టుబాటు చూసుకోనుటవలన అమలు జరుపలేకపోయినదనియు, అహారక్షి ప్రతిఫలం ఈ ప్రభుత్వము వసరులను ఉపయోగించదనియు, సాధ్యమైనంతవరకు కేంద్రప్రభుత్వము మన కోర్కెలను మన్నించుచున్నా రనిని

కాంగ్రెసర్గి పాయఅయిన మణిముత్తార్ నదికి కట్టగట్టి ప్రస్తుతము సముద్రం పాలు అవుతున్న నీరును మరల్పుటవలన తిరునెల్వేలి జిల్లాలో అయిదు తాలూకాలలో వ్యవసాయము సాధ్యమవుతుందనీ ఏటా 20 వేల టన్నుల ఆహారము వృద్ధి అవుతుందనియు మంత్రి భక్తవత్సలం గారు తెలిపిరి.

అదే సమయమున హోజరయియున్న ఆహార మంత్రి రోజ్ విక్టోరియా ప్రాజక్టునుగిర్గించు దున్నదుకు సంతృప్తిని వెల్లడించుచూ ఇది పూర్తి అవుటకు నాల్గున్నర సంవత్సరము అవుతుందనిరి.

ఈ శంఖుస్థాపన మహోత్సవమునకు అధ్యక్షత వహించిన తిరుచిరాపల్లి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ నాడార్ ప్రజల విశ్వాసములు ఇచ్చుటకు ముందుకు వచ్చినందున ఇది ఒక విలక్షణమైన ప్రజాశక్తి యనిరి

కాంగ్రెసునుండి రాజీనామా

కలకత్తా, నవంబరు 29 బెంగాలు రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి యైన జే కే సేన్ (యం యల్. ఏ) భారత జాతీయ కాంగ్రెసు నుంచి రాజీనామా పంపారు తన తీర్మానిత కర్షక ప్రజాసమాజ్ పార్టీలో చేరదానికి నిశ్చయించుకొన్నాడు.

వర్గరహిత ప్రజాస్వామిక సంఘము నే తన్ను ఆదర్శంనుంచి కాంగ్రెసు దినదినమూ తప్పిపోతున్నదనీ, ప్రజాబాహుళ్యంయొక్క కష్టాలను, క్షోభలను, వారి బాధలను ప్రతిఫలించడం మాని వేసిందనీ, కాంగ్రెసు జాయకత్వాన సాంఘిక-ఆర్థిక విప్లవము నే ద్వితీయ విప్లవ సంధిరణంగా మారుకుపోతున్నదనీ ఆయన ఒకప్రకటనలో చెప్పాడు.

ఇండియా కోస్తావాణిజ్యంలో భారతీయ నౌకలు

బొంబాయి, నవంబరు 29: 1951 ఆగస్టు 15 వ తేదీనాటికి కోస్తా వాణిజ్యాన్ని పూర్తిగా భారతీయ నౌకలకే ప్రత్యేకించాలనీ భారత ప్రభుత్వం చేసుకున్న నిర్ణయం అంతకంటికూడ సఫలం అవుతున్నదనీ అతిశయ సర్దాలు చేరు పెల్లడించారు

గడచిన రెండు సంవత్సరాలలోనూ కోస్తా వ్యాపారంలో విదేశీనౌకలు తగ్గిపోయినవనీ, భారతీయ నౌకలకు లైసెన్సు పద్ధతి తీసివేసిన తరవాతి నూడు కోస్తా నౌకలు భారతీయులవి—కోస్తా వాణిజ్యంలో ప్రవేశించినవనీ, మరి మూడు విశాఖపట్నంలో జూన్ నెలలో పూర్తి కానున్నవనీ, వారు తెలిపి చేస్తున్నారు. అంతేకాక వచ్చే 6 నెలలలోనూ మరి కొన్ని నౌకలను భారతీయ సంస్థలు కొనవచ్చునని కూడా వారు తెలియజేస్తున్నారు.

1939 లో భారతీయ నౌకల మొత్తం పరిమాణం 125 వేల టన్నులే ఇప్పుడది 350 వేల టన్నులయినది.

చాకిరీ ఈనాములు

'సాగుచేసేవారికి పట్టాలిప్పించాలి'

ఆంధ్రరాష్ట్ర నాయీబ్రాహ్మణ సంఘం తీర్మానం

ఏలూరు, నవంబరు 26 ఆంధ్రరాష్ట్ర నాయీబ్రాహ్మణసంఘ సర్వసభ్య సమావేశం గత మంగళవారం ఇక్కడ వీరేపల్లి కోట్లింగంగారి అధ్యక్షతను జరిగినది. గ్రామ పనివారల జీవనోపాధికి భంగము కలుగకుండ చాకిరీ యీనాముల పట్టములో తగువిధమైన మార్పులు కలిగించి పట్టాలు యిప్పించవలెనని ప్రభుత్వమును కోరుచు తీర్మానించారు ఈ విషయమై ప్రభుత్వంవారికి విజ్ఞాపిక సమర్పించుటకు వీరేపల్లి కోట్లింగం, తూబాటి త్రిరాములు, కాలిత్రి సిద్ధపారి, ఎస్. వెంకటేశ్వర్లు, పలకలూరు జారాయణ, యిర్వల శేషగిరిరావు, అండలూరి మూర్తన్నగార్లతో ఒకకమిటీ ఏర్పాటుచేశారు

పాయంకాలం అల్లూరి సత్యనారాయణ రాజుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది

పట్నాల అప్పలనారాయణ, గుడ్లవల్లేటి వెంకట్రాదిగార్లు ప్రార్థన చేశారు. పట్టణ సంఘంతిరుపున నిడుమోలు రాఘవయ్యగారు అధ్యక్షునికి విజ్ఞాపిత్రం సమర్పించారు. పెనుగొండ సంఘంవారు కోటిలింగంగారికి పత్రం సమర్పించారు కోటిలింగంగారి ప్రారంభోపన్యాసం తర్వాత పలకలూరి జారాయణగారు నాయీబ్రాహ్మణులకు వృత్తి పన్ను, హెరడుకౌనాల లైసెన్సులూ వుండరాదనీ, వీరికి తే పేదను నిషేధించటం, తేలపోతే అవాదినుంచీ వీరికి ఉన్న ఈనాములకు పట్టాలు యిప్పించటం ప్రభుత్వ కర్తవ్యమనీ ప్రసంగించారు

అల్లూరి సత్యనారాయణ రాజుగారు నాయీబ్రాహ్మణులు పల్లెడించిన కోర్కెలు సహేతుకమైనవని అంటూ, ఈ సంస్థీయుల అభివృద్ధికి ఉచిత విద్యార్థి వేతనాలు కల్పించాలనీ, అనూచానంగా వారు కొనసాగిస్తున్న ఆయుర్వేదవైద్యాల వృత్తిని ప్రోత్సహించాలనీ అన్నారు

అనాకాపల్లి రైలు ప్రయాణీకుల ఇబ్బందులు

తొలగించ ప్రాయోపవేశంచేసిన వి. ఎస్. సాగర్‌గారి పరిస్థితి

అనకాపల్లి, నవంబరు 29: ఇటీవల రైల్వే సౌకర్యం విషయంలోనూ, రైళ్ళ రాకపోకల విషయంలోనూ కొన్ని అత్యావసర మార్పులకై స్థానిక రైలు ప్రయాణీకుల సంఘాధ్యక్షుడు వి. ఎస్ సాగర్‌గారు ఈ 26 నుంచి ప్రాయోపవేశం చేస్తున్నారు.

వారి ప్రాయోపవేశానికి ఇది నాల్గవ రోజు ఆయన స్థితి జాగాటికి క్షీణిస్తోంది ప్రజలలో ఆందోళన హెచ్చింది. 4రోజుల పాటు అన్ని రకాల సర్వీసు వ్యాపారాలకు ఇక్కడ కట్టివేయాలని తీర్మానించు కొంటున్నారని, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు గంధి కన్నయ్య పంతులుగారు వ్రాస్తున్నారు

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీ యూనియన్

చెన్నపట్నం, నవంబరు 26: ఆంధ్ర వ్యవసాయకూలీ యూనియన్ అధ్యక్షుడు వేముల హర్షయ్య గారు యీ మధ్య జారిన సూతన కార్యవర్గము గా నియమించిరి:

ఉపాధ్యక్షులు: ఊరెన వెంకటరాజా దాసరిందనము గార్లు ప్రధాన కార్యదర్శులు: మరుపిల్ల చిట్టి, సూతిలపాటి జోషుగార్లు సహాయ కార్యదర్శులు పరేంద్ర వెంకట సుబ్బయ్య, జానరి పంతీపరావు గార్లు, వ్యవస్థాపక కార్యదర్శి: పక్కా చివవెంకయ్య గార్లు, కోశాధికారి: అల్లూరి సత్యనారాయణ రాజుగారు, సభ్యులు విశాఖపట్టణము జిల్లా పడిపూడి వెంకటేశం, అయిలపాక శ్రీ రాములు, కర్లిక కైలాసి దాసు, పోతుల సుబ్బయ్య గార్లు

కూర్పు గోదావరిజిల్లా కొత్తపాలెం రయ్య, ఉండ్రు సుబ్బారావు, రెడ్డి రామయ్య, పడల సూర్య నారాయణగార్లు పశ్చిమ గోదావరి జిల్లా: కాంగ్రెసుల శ్రీ రామ శెట్టి, గోవెంకట రెడ్డి, అక్కంపెట్టి సుబ్బారావు, పంబూరి శ్రీనివాస రావుగార్లు కృష్ణా జిల్లా: సంగం వెంకటరమణయ్య, మహమ్మదు సూరిక్ల, కొమారి సరిసింహం మూర్తిగార్లు గుంటూరు జిల్లా: అళ్ల చలమయ్య, బి సి శేషరావు (ఎం పి.), మూతోక్క పాంబశివరావు, సురిందపల్లి కోటయ్య మహమ్మదు సలాం (ఎం ఎల్. ఎ), మహమ్మదు జాలిబు (ఎం పి.), బనగాన పేరుకు, నెల్లూరు జిల్లా: కిడిగాయ్ రాయప్ప, ఎం సుందర రామయ్య గార్లు కర్నూలు జిల్లా: పి. లింగం, గోడిన వర సింహం గార్లు. కడపజిల్లా: గంగాధరశివ (ఎం పి), డి. గోవిందదాసు (ఎం. ఎల్ ఎ), గార్లు మదరాసు: పి. ధనపాల్, ఎస్ ఘటికాచలం చెట్టి, బోయి భీమన్న గార్లు.

విశాఖ జిల్లాలనుండి తిర్వాతి నియమం చేయగ.

వరిసాగులో తగ్గుదల

కటక్, నవంబరు 29 1950-51 సం॥ రెండవ పంటలో వరిసాగు ఒరిస్సా రాష్ట్రంలో తగ్గిపోయినదని నేడు ప్రకటించబడ్డది 1949-50 సం॥లో 42,42,000 ఎకరాలు సాగు కాగా, ఇప్పుడు 41,68,000 ఎకరాలు మాత్రమే సాగవుతున్నది.

మద్రాసువార్తలు

రైతులకు ఇనుము ఉక్కు పంపిణీ

సహకారసంస్థల ద్వారా చేయుటకు ప్రభుత్వ నిశ్చయం

మదరాసు, నవంబరు 30 వ్యవసాయము నకు అవసరమగు ఇనుము, ఉక్కు పంపిణీ కార్యమును సహకార సంస్థలకు ప్రభుత్వము వారు అప్పగించిరి ఇంతవరకు ఈపని జిల్లాలలోని డిపోలద్వారా వ్యవసాయశాఖవారే నిర్వహించుచుండిరి

సహకార సంఘాల రిజిస్ట్రార్లు ఇందు నిమిత్తం కొన్ని సంస్థలను నిర్ణయించిరి ఇనుము, ఉక్కు కావలసిన రిపిన్యూ, వ్యవసాయశాఖ ఉద్యోగుల సిఫారసులతో వరభూస్తులను గురించి సహకార సంస్థలకు పంపుకోవలెనని రైతులకు ప్రభుత్వమువారు హెచ్చరిక చేసిరి

1950-51 లో నువ్వులపంట

మదరాసు, నవంబరు 29 పశ్చిమములో తగినవంతర్షము లేకపోవుట కృష్ణా, అనంతపురం జిల్లాలలో నువ్వులపంట నష్టమైనదని ప్రభుత్వమువారు నేడు ప్రకటన చేసిరి కృష్ణా, అనంతపురం, నెల్లూరు, దక్షిణార్కాట్, ఉత్తరఆర్కాట్, సేలం, కోయంబుత్తూర్ తిరుచినాపల్లి, మధురజిల్లాలలో నువ్వు పంట మాత్రమే కొద్దిగా అధికమగునని అంచనా వేసిరి నువ్వు విత్తనములధర అట్టోబరు 6 తేదీ ధరలన్న నవంబరు 4 తేదీకి 8% ఎక్కువ అయినదని ప్రభుత్వమువారు ప్రకటించిరి

కందులపంట నివేదిక

రాష్ట్రంలో అక్టోబరు 26 వరకు 267,800 యకరములలో కందులు పంట వేసినట్లు అంచనా వేయబడెను నిరుటికన్న 8.9% విస్తీర్ణము తగ్గినదని వ్యవసాయమునకు జాతీయ లేవంచు విస్తీర్ణము తగ్గినదని ప్రభుత్వమువారు ప్రకటించిరి విశాఖపట్నం, తూర్పుగోదావరి, గుంటూరు, కర్నూలు, బళ్ళారి, అనంతపురం, దక్షిణఆర్కాట్, ఉత్తరఆర్కాట్, సేలం, కోయంబుత్తూర్, తిరుచినాపల్లి జిల్లాలలో కందులు పండించెదరు విశాఖపట్నం, అనంతపురం, బంగ్వాట్, తంజావూరుజిల్లాలో కందులపంటక్రింద విస్తీర్ణం పెరిగెను.

71 ఇండలో సారా తయారుచేయుట

మూలయి ఇటుకబట్టీవద్ద పోలీసులు 71 ఇండ్లను పోడాచేసి, 10, గాలనుల సారా రూ. 1500 విలువగలది, 150 గాలనుల ఫెర్మెంటు చెడువాసు జప్తుచేసి రూ 28 మందిని అరెస్టు చేసిరి.

473 డజనుల ఫారిన్ లిక్కరు సెన్సు ఆఫ్ రూ 14000 లకు ఢిల్లీ నుండి వచ్చిన రాధాకృష్ణ అనే వర్తకునకు విక్రయించి, కాశీ చెట్టిపిధిలో రహస్యంగా ఎత్తుచుండగ, యిది పొండిచెరీనుండి దొంగతనంగా తెచ్చినదని తెలిసి పోలీసు ఇన్‌స్పెక్టరు కృష్ణారెడ్డి తదితరఉద్యోగులు జప్తుచేసి, వాటిని అమ్మిన వారిని జిల్లా మున్సీఫు ఎదుటకు అరెస్టుచేసిరి.

మదరాసు చేమగ్గాల కమిటీ

మదరాసు, నవంబరు 30: మద్రాసు రాష్ట్రి చేనుగ్గాల సంఘంవారు కంట్రోల్సు డైరక్టరు ఎం ఎస్ శివరామునగారి అధ్యక్షతను నిన్న సమావేశమయి, చేతిమిలులందు 40 అం - 48 అం వెడల్పుబట్టలు తయారుచేయకుండా జారీచేయాలని కోరుచు తీర్మానించిరి. ఇందువలన చేనుగ్గాల వారి వస్త్రములకు విరాకియొక్కువయి వారికి సహాయకారిగా నుండునియు, వస్త్రములు వాడుక చేసేవారికి యిబ్బంది లేకుండా 40 అంగుళపుపట్టు వెడల్పు విధిలులు తయారుచేయుట మంచిదనియు, అభిప్రాయం ప్రకటించిరి ఇండియాలో మిల్లుల నెలమొత్తంపై 8.60 లక్షల గజాలవస్త్రము ఇంతకుముందు తయారుచేయుచున్నారనియు, అందు 990 లక్షల గజాలు 44-48 అం. వెడల్పుగలవని తెలియవచ్చెను.

చేనుగ్గాలు 30 పైగానున్న వస్త్రపరిశ్రమ పేక్టరీగా పరిగణించాలి గాని, యిప్పటివలె 10 మగ్గాలుంటే పంపక్షు, ఫాక్టరీఅవుతాయని మదరాసు ప్రభుత్వంవారిని కోరిరి.

ఇండియా-జపాన్ వ్యాపారం

న్యూఢిల్లీ, నవంబరు 29: 210 లక్షల స్టర్లింగ్ విలువగల సరుకును ఇండియా, జపానులు 1951 లో ఇచ్చి పుచ్చుకోగలవు. స్టర్లింగ్ ప్రాంతంలో జపాను చేస్తున్న

రాయితీలు

కార్పొరేషను

మదరాసులో త్రాగునీటి సరఫరా ప్రాంతాలందు ప్రజాసౌకర్యముల కొరకు, పాలీవారూ రీ లక్షుల వా॥ నరసంపరకు గ్రాంటిస్తున్నుని కార్పొరేషను కోరగ మదరాసు ప్రభుత్వంవారు ప్రస్తుతం యివ్వలేమన్నారు

కార్పొరేషనువారు మురికివాడెముల మరమ్మత్తుకి రూ 10 ల, అద్దెయిండ్లు కట్టుటకు రూ. 10 ల, వీధుల మరమ్మత్తుకి రూ 10 ల, మొత్తం 30 లక్షల ఇంకుమెన్సు కంపెనీలందు, క్యాంపులందు 30 పంకి యు ణ ము 8½% బడ్డీపై చేయదలచి ప్రభుత్వంవారి అనుమతికోరిరి. కొన్నిలు ఆమోదంపై మూడుదఫాలుగా యూ యుణంచేసి, ఆవసరాలకు వినియోగించాలను మరతుపై, యుణం చేయుటకు ప్రభుత్వంవారు అంగీకరించిరి

సిద్ధముగనున్నవి

యస్ జస్ యల్ కి తెలుగు పెట్రన్ ఎగ్జామినర్, 64 పేజీలు. వెల 0-10-0 [illegible] ఫారము జనరల్ సైన్సు ప్రశ్నోత్తరములు. 72 పేజీలు 10-0 అయినవారు :-

శ్రీనివాస పబ్లిషింగ హౌజు మద్రాసు

ప్రకటన

ఈస్టు ఇండియన్ రైల్వే.

గుడ్సు ఇన్‌వాయిస్ పుస్తకము కనపడలేదు

కలకత్తా గుడ్సుకు నం. 853250

మంది 853299 లు కలిగిన గుడ్సు యిన్‌వాయిస్ పుస్తకము (ఫారం నం. B A Com 559) హౌరా, ఇ ఐ రైల్వే- ఎందింగు మూవరింగ్ కెందెంటు ఆఫీసు యొక్క పేపర్ టిక్కెట్ల పెక్షనులో కనబడుట లేదు

ప్రజలు వారి వ్యాపార లావాదేవీలలో పడకవమందికి రైల్వే రశీదులు అంగీకరించుండ జాగ్రత వహించవలె వని వారికి యిందు మూలమున తెలియపరచబడుచునది

చీఫ్ కమర్షియల్ మానేజరు.

ప్రకటన

కంటూరుజిల్లా తెనాలి కాపురస్తులు

పిరిగిరి చిన నరసారెడ్డిగారు మూళం పెనీలో తమ కొనంగిన 58054 నెంబరు పట్టా పోయినదని తెలుపుచూ, కొత్త పట్టా కోరియున్నారు. కావున ఈ తేదీ లగాయతు నెలదినముల లోగా యెవరు రెట్టి ఆక్షేపణలు తెలుపనిచో, వారికి దూప్లికేటు పట్టా జారీ చేయబడును

ఇట్లు,
ధూర్జటి సుబ్రహ్మణ్యం,
ఎం ఎ, ఎస్ ఐ ఎ యస్ ఎస్ ఎస్
కార్యదర్శి.

కుంటిపట్నం
28 11 50.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

ప్రకటన

మద్రాసు హైకోర్టులో
O P No 294 of 1950

చెంగల్పట్టు జిల్లా, త్రిపెరంబుదూరు తాలూకాలో లేటు యాదగిరి తాయారమ్మగారియొక్క ఆస్తులు వగైరాలకు సంబంధించినది.

పిటిషనర్లు : { సి రాఘవులు చెట్టి, సి వెంకటేశం చెట్టి

పైన్దు మూలముగ తెలియజేయునదేమనగా 13-4 1950 తేదీన, చెంగల్పట్టు జిల్లా, త్రిపెరంబుదూరులో పని పోయిన పై యాదగిరి తాయారమ్మగారియొక్క పామాసులు వగైరాలయొక్క లెటర్స్ ఆఫ్ అడ్మినిస్ట్రేషనుకు పైనదరాంచిన పిటిషనర్లు దరిఖాస్తు చేసియున్నారు ఆ పామాసుల మొత్తము విలువ రు. 4 994-13-0లు నికరపు విలువ రు 4,244-13 0 న్నూ అయివున్నది పి ముత్తుకుమారస్వామి ముదల్యారు,

పిటిషనర్ల తరపు అడ్వొకేటు,
18, లా చేంబర్సు, హై కోర్టు భవనములు, మద్రాసు

కుష్ఠు * బొల్లి

రగ్గు రాగుమచ్చలు, పెగ, పవాలువ్యాధులకు, గ్యారంటీ చికిత్స కొరకు ఉచితం [illegible] రెడ్డి అండ్ కో, భాస్కరాశ్రమం గోపాలపురం, తూ గోదావరి

ఎజంట్లు కార్ అండ్ కంపెనీ
2, తంబుచెట్టి వీధి మదరాసు 1

పజయవాడ

ఈ పట్టణ అగ్నిమాపకులత్రియ సంఘం తమ 28-వ వెదసింగు వీరాలాపురయ్యగారి అధ్యక్షతను సమావేశమైనారు ఈ సంఘమూలమూర్యాన ఒకమహాసభనుజరుపు నిశ్చయించారు. పెదసింగు జాగళ్వరరావుగారు అధ్యక్షుడుగా, కంజాల అమృతస్వామిగారు ఉపాధ్యక్షుడుగా, పడమటుటి వెంకటాద్రి, కన్నా వెంకటేశ్వరరావుగార్లు సంయుక్తకార్యదర్శులుగా, మరి 16 మంది సభ్యులుగాగల ఒక ఆహ్వానసంఘాన్ని ఏర్పాటుచేశారు.

కృష్ణాజిల్లాలో టూరింగ్ అండ్ గ్రాండ్ నట్ మార్కెటింగు సొసైటీకి "19 1" సంవత్సరమునకు కారంపూడి గోపాలకృష్ణయ్యగారిని చైర్మన్‌గా ఎన్నుకొన్నారు

తెనాలి

ఈ 19-వ ఇక్కడ దయానంద ఆశ్రమంలో బ్రాహ్మణకుటుంబానికి చెందిన పాటిబండ లక్ష్మీకాంతంగారికి, కమ్మకుటుంబానికి చెందిన బల్లూరి వెంకాయమ్మగారికి ఆర్య సమాజపద్ధతిపై వివాహంజరిగింది. వధూవరులిరువురూ పశ్చిమ జిల్లాలూకా జలాలుపురం గ్రామస్థులు.

గుంటూరు

స్థానిక అసిస్టెంటు లేబరు ఇన్‌స్పెక్టరు సి జానకిరావు జాయుడుగారు, పాత్రలపట్ల నిబంధనల నుల్లంఘించిన మారిశెట్టి లక్ష్మీకాంతయ్య, గోలి ఈశ్వరరావుగార్లపై కేసు పెట్టారు సబ్ మేజస్ట్రేటుగారు విచారించి వారికి చరుపగా రు 40/-లు, రు. 15/-లు, జుల్మానా విధించారు.

హేమలతా బట్టలమిల్లుకార్మికులు ఈ 24 న చావలి సూర్యనారాయణగారి అధ్యక్షతను సమావేశమై జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు అనుబంధంగా సంఘంఏర్పాటు చేసుకొన్నారు వందనంగారు సంఘప్రయోజనాన్ని వివరించారు ఈ సంఘానికి అధ్యక్షు, కార్యదర్శులుగా రంగారావు, కృపానందంగార్లు ఎన్నికైనారు

చిత్తూరు సంస్కృతభాషా ప్రచారిణీ సభ మాండలిక శాఖసభ్యుల పాటిబండ ప్రసాదరావుగారి అధ్యక్షతను ఈ 21 న అరండల్ పేటలో సమావేశమైనారు స్థానిక శాఖ అధ్యక్షుడుగా రాయప్రోలు లింగసోమయాజులుగారు, ఉపాధ్యక్షులుగా పోలీసు పర్యవేక్షకులు వాసిరాజు వీయరామయ్యగారు, కార్యదర్శిగా చేతి సుబ్బారావుగారు, కార్యవర్గసభ్యులుగా దివాకరుని లక్ష్మీనారాయణపంతులు, పాటిబండ ప్రసాదరావు తాళేపల్లి పరమానందం, కోటరాజా సత్యనారాయణశర్మ, దిట్టకవి రామారావుగార్లు ఎన్నికైనారు.

బందరు

హిందూకాలేజి, హైస్కూలు పరిపోషణ సాధ్యాయ సంఘయాజమాన్యాన ఇక్కడ ఈ 28 వ ఏర్పాటైనసభలో, పరిశోధనవిద్యాపీఠస్థాపకుడు ఎన్ సి చంద్రగారు స్వతంత్ర హిందూదేశంలో బోధించదగిన విద్యను గురించి ప్రసంగించిరి. సంఘకార్యదర్శి ఎస్ శ్రీరామమూర్తిగారి వందనములతో సభ ముగిసింది.

పరకాలసంఘాల జాయింటు రిజిస్ట్రారు కె ముత్తుకృష్ణయ్యగారు ఈ 24 న ఇక్కడికివచ్చారు స్థానికపాల పరకాలసంఘాల సమాఖ్య అధ్యక్షు, కార్యదర్శుల డాక్టరు కాళ్లపల్లి అచ్యుతరామయ్య విన్నకోట వెంకటస్వామిబాయుడుగార్లు వారికి స్వాగతమిచ్చి, పూరిలో పాలసంఘాలు వారికి చూపించారు తర్వాతజరిగిన సభలో ముత్తుకృష్ణయ్యబాయుడుగారు పశుపుష్టి, పాలసంఘాల అభివృద్ధిని గురించి కొన్నిసలహాలిచ్చారు.

బరంపురం

1942 విప నోద్యమంలో అరెస్టయి బరంపురం జెయిలులోఉండి, 1943 లో చనిపోయిన ఎల్లాయి పన్నయ్యగారి మృతవార్షికోత్సవం ఈ 22 వ డాక్టరు పూడిపెది సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగినది పలువురు పన్నయ్యగారి ధీరోదాత్తచరిత్రనుగడిస్తూ ప్రసంగించిరి

తుని

ఈ తాలూకా రైతులు, భూస్వాములు సమావేశమై, నీటివసరులను అభివృద్ధిపరచు కొనేందుకు ఒక సంఘంగా ఏర్పడ్డారని పి పాపయ్యరాజాగారు వ్రాశారు

మద్దికెర

కర్నూలు జిల్లాబోర్డు సభ్యుడు ఎం తమ్మిరెడ్డిగారి అధ్యక్షతను ఈ 28 వ ఇదట శిష్టా సుబ్రహ్మణ్యంగారి (రాజమండ్రి) సంగీతకచ్చేరి జరిగింది వందప్పగారు (సుంకిశ్లు) ఫీజులు వాయించారు. గ్రామప్రజల తరపున సోమసుందరంగారు సంగీత విద్వాంసుడికి 116/-ల విరాళాలను సమర్పించారు.

శ్రీకాకుళం

ఇక్కడ మునిసిపల్ హైస్కూలు ఆఫీసరు, కమిషనరుగా పనిచేసి బదిలీఅయిన కె కామరాజు పంతులుగారికి వీడ్కోలు ఇవ్వటానికి, వారిస్థానంలో వచ్చిన త్రిపురనేని పి జాగభూషణంగారికి స్వాగత మీయబూనికి స్థానిక పురపాలక సంఘంవారు ఈ 24 వ సభ జరిపారు.

ఎలూరు

స్థానిక నివాసమితివారు పడుపుమన్న "ప్రకాశ్ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్" మహాయార్థమై, మద్రాసు సెక్రటేరియట్ ఆంధ్ర డ్రమెటిక్ అసోసియేషన్‌వారు ఈమధ్య యిచట జిల్లా కలెక్టరు కె సి ఎల్ గ్వాక్‌గారి సమక్షమున "అనార్కలి" నాటకమును ప్రదర్శించిరి. సమితి అధ్యక్షుడు మూల్పూరు రంగయ్యగారు, అసోసియేషన్‌వారికి కృతజ్ఞత తెలుపుచు ఈ ప్రదర్శనమువలన సుమారు రు 1వ,000/-లు పోగయ్యెనని వెల్లడించిరి సమితి తరపున అసోసియేషన్‌వారికి పండితప్రశస్తిపత్రం బహూకరించిరి

అవనిగడ్డ

స్థానిక రీడింగు సర్కిలు ప్రథమ వార్షికోత్సవసందర్భమున ఈ 26 న కాకానివరసింహారావుగారికి సన్మానము జరిగెను ఆ సందర్భమున సభకు గ్రంథి రంగారావుగారు అధ్యక్షత వహించిరి

రాజమహేంద్రవరం

జనాభాలెక్కల జాయింటు కమిషనర్ భద్రాచలంనుంచి ఇక్కడికు ఈ 26 వ వచ్చారు. సూపరింటెండెంటు, డిప్యూటి కలెక్టర్లు, సూపర్ వైజర్లు హాజరైన సభలో వారు జనాభా లెక్కల తయారీలో పద్ధతులను గురించి ప్రసంగించారు.

స్థానిక రామకృష్ణ సేవాసమితిలో ఈ 26 వ స్వామి నిత్యబోధానందగారు ఆధ్యాత్మిక విషయములపై ఉపన్యసించిరి.

గొల్లపల్లి

కృష్ణాజిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు కాకాని వెంకటరత్నంగారు ఈ 24 వ ఇక్కడికు వచ్చారు వారి ఆధిపత్యాన గ్రామస్థులు స్థానిక అన్నే రామకృష్ణయ్య బోర్డు హైస్కూలు భవన నిర్మాణానికి ఒక సంఘాన్ని ఏర్పరచారు దానికి అధ్యక్షుడుగా గోగినేని వెంకటసుబ్బయ్య, కార్యదర్శిగా భద్రాచల సీతారామయ్య, సభ్యులుగా సూర్యప్రకాశరావు, శిరిపురపు సీతారామయ్య, కోటేరు వెంకయ్య, అన్నే రామకృష్ణయ్య, ఉపసంఘ సభ్యులుగా గోగినేని రాధాకృష్ణయ్య, ఎం శ్రీనివాస వరదాచార్యులు, పొట్లూరి వీరరాఘవయ్యగార్లు ఎన్నికైనారు.

మధ్యాహ్నం వెంకటరత్నం ప్రస్తుతం ఏర్పరచిన పాకలలో పాఠశాలకు ప్రారంభోత్సవం జరిపారు

నెల్లూరు

స్థానిక మైకాగనుల కార్మికుల యూనియన్ కేసులపరిహార సంఘంవారు ఇటీవల జిల్లాకలెక్టరు జోగప్పగారి అధ్యక్షతను సమావేశమైనారు స్థానిక తయారీగార వైద్యశాలలో 8 మందుల వసతి కలిగిన ఒక ప్రత్యేక భవననిర్మాణానికిగాను రు 15, 000/-లు, ప్రభుత్వ వైద్యశాలలో ఆదనంగా 2 మంచములను ఏర్పాటుచేయుటకు రు. 1000/-లను విరాళము లిచ్చుటకు తీర్మానించారు. తిలూరులో వైద్యశాల, విద్యాశాలల నిర్మాణానికి గాను జి పంజీవప్పనాయుడుగారు రు. 50, 000/-ల విరాళమీయ వాగ్దానము చేసివున్నందున ఆ పనుల ప్రారంభింపతీర్మానించుకొన్నారు.

చిత్తూరు

ఈ జిల్లా సెషన్సుజడ్జిగా పనిచేసి ఉద్యోగవిరమణం చేస్తున్న అజీజ్ అహమ్మద్ గారి గౌరవార్థం స్థానిక న్యాయవాదులు ఈ 24వ అల్పాహార విందు చేశారు జిల్లాకలెక్టరు రామచంద్రగారు చంద్రగిరి సబ్‌కలెక్టరు జిల్లాలోని అందరు మునసబులు హాజరైనారు ఆ సందర్భమునసభలో టి కె వీరాచారి, డి. త్రివిక్రమాచార్యులుగార్లు జడ్జిగారి గుణశీలములను కొనియాడారు.

వెంకటగిరి

వెంకటగిరి, బంగారుపేట, నూలు పంపిణీ సహకారసంఘాల అధ్యక్షులు, సభ్యులు నూలు వర్తకులతోపాటు ఇంటింటికి తిరిగి, నుగ్గులు చేసే కాంగ్రెసు స్వయముగా తనిఖీ చేసి కొన్నిలు పంచుతున్నారు.

మారుపేరు

ఇక్కడ ఈ మధ్య గణపతిహోమియోప్లాస్టర్సును తెరిచిన పందర్భంలో తోటిపల్లి హనుమంతరావుగారి అధ్యక్షతను సభ జరిగింది ఈ స్టోర్సు అధిపతులు జోవిజ్ఞానికి కనిపెట్టిన ఒక కొత్త కొవదాన్ని గురించి వారు ఉపన్యసించారు ఫిట్టిప్రోం కాలసుందరంగారి వందనములతో సభ ముగిసింది.

భద్రాచలం

స్థానిక విజ్ఞాన సమితిసభ్యులు ఇటీవల కొండపల్లి రామచంద్రరావుగారి అధ్యక్షతను సమావేశమైనారు డిసెంబరు 28 29 లలో హైద్రాబాదులో జరుగనున్న అఖిలభారత విజ్ఞానవిషయిక సమావేశానికి తమ ప్రతినిధిని పంప తీర్మానించారు

ఈ 21 వ త్రిరామదేవాలయంలో శ్రీ రామనవమి ఉత్సవాలు జరిగింది ఒక భక్తుడు కైంకర్యంచేసిన సంధ్యహారతిపై సూర్యప్రభ వాహనాదికములతో విగ్రహమును అలంకరించారు ఉత్సవమును చూడవచ్చిన వారికి కేవలమూడి కొరులు తిరుపతులు ఏర్పరచారు.

విజయవాడలో దక్షిణ భారత పరిశోధన సంస్థ

ముఖ్యమంత్రి కుమారస్వామిరాజా ప్రారంభోత్సవం

విజయవాడ, నవంబరు 27 ఇక్కడనూతనంగా స్థాపించిన సౌత్ ఇండియా రీసర్చి ఇన్‌స్టిట్యూటుకు మద్రాసు ముఖ్యమంత్రి పి ఎస్ కుమారస్వామి రాజాగారు నేటి సాయంకాలం ప్రారంభోత్సవం జరిపారు ఎఫికు డా॥ టి వి ఎస్ చలపతిరావుగారు అధ్యక్షత వహించారు

ఇన్‌స్టిట్యూటు డైరెక్టర్లు మంత్రిగారికి వినతిపత్రాన్ని సమర్పించారు కుమారస్వామి రాజాగారు ఇలా ఉపన్యసించారు :

"ఈ ఇన్‌స్టిట్యూటువారు తయారుచేయదలచిన వస్తువులలో అధికం ప్రజారోగ్యాన్ని, తద్వారా ప్రజా సౌఖ్యాన్ని అభివృద్ధి పరచేవి, ఇటి అరుదైనవస్తువుల కొరకు మన దేశం యింతవరకూ విదేశాలపై ఆధారపడి వున్నది ఈ సుందులుమాకులు విదేశాలనుంచి దిగుమతి చేసుకోవటంలో మనదేశం హెచ్చు మొత్తాలలో ధనవ్యయం చేసేంది ఇకమీదట భారతదేశం ప్రతి చిన్నివస్తువు కోసమూ యితర దేశాలపై ఆధారపడి వుండదు"

ఇట్టి అవసరవస్తువుల ఉత్పత్తికి వలసిన శక్తి, ప్రజ్ఞ, మన దేశప్రజలకు లేకపోలేదు అందుకు అవసరమయ్యే అంగబలము, ముడి పదార్థాలుకూడా కొరతగా లేవు" మనకు కావలసినదల్లా, బుద్ధిచేత సాధించిన విశేషాలకు వ్యక్తిరూప మాపాదించగల నైపుణ్యం మాత్రమే పెద్దఎత్తున పారిశ్రామిక కేంద్రాలను నిర్మించి నిర్వహించగల పాటవాన్ని కూడా మనం పెంచాదించుకోవాలి వ్యావహారికంగానూ, పారిశ్రామికంగానూ, మన దేశాన్ని స్వయంపోషకంగా తయారుచేసే ప్రయోజనానికి మన బుద్ధిధనమూ మన శక్తి సామర్థ్యాలను మనం వ్యయపరచుకోవాలి ఏ ఎరిక్రమనుశాసి నిర్వహిం[illegible] లో పాటించవలసినది లాభాలుమాత్రమే [illegible] పరిశ్రమలో ఒకవిధంగా భారస్వామ్యకార్మికుల అభ్యున్నతికూడా అవసరం పారిశ్రమ కంతటికి పట్టుగొమ్మయైన వినియోగదారుల శ్రేయస్సు పై అన్నిటికంటే ప్రధానమైన దానిగా పరిగణించాలి ఈ విధంగా పంపులోని అన్ని తరగతులవారి అభ్యున్నతికి పాటుపడటమే యిప్పటి ఈ ఇన్‌స్టిట్యూటుకుకూడా ధ్యేయం కావలదని ఎత్తిచిస్తున్నాను" (స్వ వి)

జండా దినం

డిసెంబరు 7 వ తేదిన జండా దినంగా నెంచి, ప్రతి ఊరిలో మన పాయింకాలం బిడ్డల ఆటలు, వినోదాలు, పాటల పేరీలు, ప్రదర్శనములు జరిపించి, వసూళ్ళను, మూర్చి 7 వ తేదీలో గాఇండియా ప్రభుత్వసైనికశాఖ కార్యదర్శికి పంపించాలని జిల్లా కలక్టరులకు కార్యదర్శి ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి

కౌశహస్తి

స్థానిక పోలీసుఆఫీసరు ఎం. రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతను ఇటీవల ఇక్కడ సభ జరిపారు ఆంధ్ర పోలీసు పార్టీ సభ్యుడు వెంకటసుబ్బారెడ్డిగారు పార్టీ ఆశయములనుగురించి ఉపన్యసించారు.

కృంగవృక్షం

ఈవూరిలోరైల్వేహల్టుస్టేషన్ తెరచేశారు రైల్వే అధికారులకు ఆహ్వానితులకు విందు చేయుటకు మూసపూడి పురప్రముఖులు రు 10/- విరాళము పంపిరని హోలంవిజయలు తెలుపుచున్నారు

కనగాల

స్థానిక జాతీయ బాలభారతీగ్రంథ నిలయ 4-వ వార్షికోత్సవం ఈ 30 వ అయ్యంకి వెంకటరమణయ్యగారి అధ్యక్షతను జరిగింది సభను గోపరాజు రామచంద్రరావుగారు ప్రారంభించారు ఎం వెంకటేశులు పాలాచార్యులుగారు ఉపన్యసించారు గ్రంథాలయ కార్యదర్శి కొన్నాదుల శచపతిరావుగారు నివేదికను సమర్పించారు చావలి రామచంద్రరావుగారి సంగీతగీతముతో సభ ముగిసింది. ఆ రాత్రి కైహింద్ బుర్రకథ దళము ప్రదర్శనములు జరిపారు ఇందు ఆకురాతి వెంకటేశ్వర్లు, ఆడిగోపుల శాస్త్రులు, వెంకటేశ్వర్లుగార్లు పాల్గొన్నారు

ఖర్గపూర్

స్థానిక పౌరరక్షణ సంఘంవారు ఈ 21 వ ఇక్కడ పాలూరి పరోపకారిగారి హరికథ, పర్గుణాబాయిగారి భరతనాట్యం, పై వి రావుగారి మాజిక్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు బాలిసు అధికారులు పెనబాకు, పెర్కీబాకుగార్లు ప్రదర్శనములకు విచ్చేసి, అయా కళాకారులను ప్రశంసించారు

వి యస్ రైల్వే ఇండియన్ కేబర్ యూనియన్ సాధారణ సమావేశం డిల్లియు వి వి వి రామలింగంగారి అధ్యక్షతన కాంకాభంజేలో 18, 19 లలో జరిగింది

రైల్వే ఉద్యోగుల జీతభత్యములు మరియు అభివృద్ధులు, కేలపు, పేస్‌ల విషయాలలో కొన్ని తీర్మానాలు చేశారు వ్యవహారాలకు తిరిగివస్తున్న వి. వి. గిరిగారిని గౌరవించడానికి తీర్మానించారు మాతకసంవత్సర కార్యవర్గానికి అధ్యక్షుడుగా డిల్లియు వి వి రామలింగంగారిని, ఉపాధ్యక్షులుగా ఎస్ ఎస్ సన్యాల్, వి పన్యాసి, జి వి రాఘవన్‌గార్లను కార్యదర్శిగా వి ఎస్ జాస్‌గారిని, కోశాధికారిగా పి ఏ ఆచారిగారిని ఎన్నుకొన్నారు.

తిరుత్తణి తాలూకాలో ఆహారపరిస్థితులు

బియ్యము బస్తా రూ 120/- లు

తిరుత్తణి, నవంబరు 29 తూతాలూకాలో బిక్షాభావమువల్ల జరిపైగలు దొండి పోవు సమయమైనని రైతాంగము భయపడుతూవుంది. ఆహారపరిస్థితులు గూడా బహు క్లిష్టముగా వున్నవి ఈ ఊరిలో నచ్చి బియ్యం బస్తా రూ 120/- వంతును, ఉప్పుడి బియ్యం బస్తా రూ 90/- వంతును చాటుమాటున అమ్ముచున్నారు కేవలం దుకాణములలో బియ్యము వగైరాలు చాలినన్ని పరిమాణము గ ఇచ్చుట లేదు తెల్లము కంట్రోలు ధరకు మచ్చుకు కూడ కనబడుటలేదు స్వ వి.

తిరుపతిపురపాలక సంఘ సమావేశం

తిరుపతి, నవంబరు 29 యీ పురపాలక సంఘ సభ్యులు నేడు పి ఎస్. రామయ్యగారి అధ్యక్షతను సమావేశమైనారు. లైబ్రరీ సెస్సు హెచ్చింపు 1-4-1951 నుంచి అమలజరుగు పుటకు అవజ్ఞప్తియనుని ప్రభుత్వాన్ని కోరారు.

తిరుపతి పంచాయితీకోర్టు సభ్యుల ఎన్నిక

స్థానిక పంచాయితీ కోరకు కొనరం పంతీరశెట్టి, టి వి గోవిందశెట్టి, పి సీనయ్యశెట్టి యస్ రామాచారి పి మునిస్వామిరెడ్డి, ఎం సుబ్రహ్మణ్యంశెట్టిగార్లు సభ్యులుగా ఎన్నికైనారు

స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సంఘం యాజమాన్యాన తిరుపతి లలితకళాసమితివారు ఈ 25 వ "రామదాసు" నాటకాన్ని ప్రదర్శించారు ఇందు ఎన్ గోవిందయ్యనాయుడు, జానకి, వెంకటేశ్వరరావుగార్లు పాల్గొన్నారు.

గంపలగూడెంలో రైతుకూలీల వివాదం

ఉద్యోగులజోక్యంవల్ల రాజీ

తిరువూరు, నవంబరు 26 : ఈ తాలూకా గంపలగూడెం కేవన్ పుపులకు యిచ్చు బియ్యం 3 లేక 4 బస్తాలనుబట్టే జాలకుండెము రూపాయి 1 కి 1½ చొ॥ న బియ్యం బ్లాక్‌మార్కెట్టులో అమ్ముచుండిరి. రైతుల వద్ద జీతములకున్న వ్యవసాయం కూలీలు బ్లాక్‌మార్కెట్టులో బియ్యము కొనలేక ప్రభుత్వం యిచ్చేందు బియ్యము చాలక జాజాయిబ్బందిని పడి బకపూట పస్తులు ఉండవలసి వచ్చెను రైతులను జీతముక్రింద ధాన్యము కొనవలెనని చాలా శోలలుండి అడుగుచుండిరి రైతులు, ప్రొడ్యూసరు సెంటులో పాలేర్లకు కొలజీతముల క్రింద ధాన్యము యిస్తామని చెప్పి మోసగించి, పాలేర్లు అడిగినే మొదట నిర్మయించుకున్నది కొక్కజీతములేగాని ధాన్యజీతములు కొనని కొందరూ, ధాన్యము అసలే లేదని కొందరుచెప్పారట. కూలీల తిరుపున గ్రామ యూనియన్ కోర్టు ప్రసిడెంటు గారు కాయకారము జరిపి విఫలులైరి ఈ 18 వ కూలీలు పనులకు వెళ్లుట మానుకొనిరి చాకలివాళ్ళను కూడా బట్టలు ఉతుకో కుండ పన్నిచేయుమని ప్రోత్సహించిరి కాని 14, 15 తేదీలలో కొంతమంది పనులలోకి వెళ్లిరి 16 వ తిరువూరు డిప్యూటి తహశీల్దారు, తాలూకా పప్లయి ఆఫీసరుగార్లు వెళ్లి రైతులను కూలీలను సమావేశపరచిరి 14, 15 తేదీలలో వూటుకూరు సబ్ యిన్‌స్పెక్టరుగారు జరిపిన సోదాభిలితంగా రైతులవద్ద పాలేర్లకు యివ్వవలసినంత ధాన్యములేక పోవుటచేత ధాన్యరూపములో యేమీ సహాయ్యము చేయలేక పోయినట్లు తెలిసింది. కేవలం పాపులకు ఇప్పుడు పప్లయిచేయుచున్న బియ్యముగాక అదనముగా సప్లయి చేస్తామని చెప్పి, రైతులనుండి కూలీలకు వకశెల జీతము కొక్కంముందుగా యిస్తించెదమని డిప్యూటీ తాశీల్దారు, తాలూకా సప్లయి ఆఫీసర్లు రాతకుదిర్చినట్లు తెలిసినది (స్వ వి)

క్షయరోగని వారణకు బి. సి. జి. వాక్సిన్

దివ్యౌషధమని డాక్టరు వాసుదేవరావు గారి ఉద్ఘాటన

కర్నూలు, నవంబరు 24 ప్రభుత్వానికి క్షయరోగ నివారణ సలహాదారు డాక్టరు కె వాసుదేవరావుగారు మొన్న నిక్కడ బి సి జి వాక్సిన్ గురించి ప్రసంగించారు ఈ వాక్సిన్ ఉపయోగాన్ని గురించి తర్జనభర్జనలు జరుగుతున్నప్పటికీ, దీనివలన క్షయరోగం రాకుండా మాత్రం చేయవచ్చునని ఆయన అన్నారు క్షయరోగాన్ని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రజల ఆర్థిక, సాంఘిక జీవన స్థాయిలలో ఎంతో అభివృద్ధికి కాలాలి అంతివరకూ క్షయరోగం బల్లమరణించే వారి సంఖ్యను చాలావరకు తగ్గించటానికి బి సి జి వాక్సిన్ ఉపయోగిస్తుంది. అని వాసుదేవరావుగారు అన్నారు. క్షయరోగాన్ని నయం చేసే విధానం మాట్లాడుతూ, వాడటంలో తగు శ్రద్ధను ఉపయోగిస్తే, స్ట్రెప్టోమైసిన్ మంచి మందనీ, దీనితో "పాస్" (పలామినో-సాలిసిన్)ను కూడా జతపరచి తాగితే ఇంకా ఎక్కువ గుణం కనిపిస్తున్నట్లు కాలా మంది వైద్యుల అభిప్రాయం కూడా తెలుసుకొన్నారని తెలియజేశారు. (పి. టి వి)

అఖిలభారత పశుప్రదర్శనం

న్యూఢిల్లీ, నవంబరు 29 అఖిలభారత పశుప్రదర్శనం హిసార్‌లో ఫిబ్రవరి 26 నుంచి మార్చి 8 వ తేదీవరకు జరుగుతుందని అధికార రీత్యా ప్రకటించబడింది కె ఎమ్ మున్షీ గారు ప్రారంభోత్సవం చేస్తారు, డా॥ రాజేంద్రప్రసాద్ గారు బహుమానాలు పంచిపెడతారు

ప్రభుత్వోద్యోగులు

మదరాసు జాతీయ రేడియో ఉద్యోగుల సంఘంవారు, సెక్రటేరియటు సంఘంవారు సమిష్టిసభ చేసి, 1950 ఏప్రిలు 1 తేదీ నుండి కరవుభత్యాలు ప్రతి ఎకానికి 8 రూ 1 అదనంగా యిప్పించాలని ప్రభుత్వంవారిని కోరుచు తీర్మానించిరి కె కృష్ణంరాజుగారు సభకు అధ్యక్షత వహించిరి

రు 10,000/- బహుమతి.

అమృతసర్‌లో బంగారు తులం రు. 3-00

క్రింది విషయాలు అబద్ధమని రుజువు చేసినవారికి రు 10,000/-ల బహుమతి యివ్వబడును.

ధరలాలమండి బట్టలవర్తకులు శ్రీ ఎల్ ముస్సీరాం వ్రాసినది : "మీరు పంపిన 12 తులాల అమెరికన్ మ్యాగ్నెట్ పార్సెలు చేసినది ఈ బంగారానికి అసలు బంగారానికి కేడా యేమీ లేదు ఈ బంగారం తయారుచేసి మీరు ప్రజలకు గొప్ప మహోపకారం గావించారు ఇదేగు ఉపాధ్యాయంకను 12 తులాల బంగారం పంపండి తరువాత ఆర్డర్లు యింకా పంపుతాను" మూ శ్రీ శ బంగారం గీటురాయిమీద అసలు బంగారమే గీయును దీనిని కరగించి విశుద్ధమైన బంగారంవలె నగలు చేయించుకొనవచ్చును ఈ బంగారానికి విశుద్ధమైన బంగారానికి ఎంత తెలివిగల నగల వర్తకులు గూడ కేడా కనిపెట్టలేరు ఈ బంగారం మార్కెటులో వ్యాప్తిపరచడానికిగాను తులం రు 8 0 0 లకు రేట్లు నిర్ణయించాము. 3 తులాల ఖరీదు రు 8/ లు 5 తు రు 15 లు 12 తులాలు రు 28/ లు ముఖ్య గమనించు : 3 తులాల బంగారం ఆర్డరుకు, ఉచితంగా 2 బొంబాయి ప్యాషను ఉంగరాలు 5 తులాల ఆర్డరుకు 2 బొంబాయి ప్యాషను ఉంగరాలు, ఒక జత చెవుల కమ్మలు, ఒక జత గాజులమ్ము 12 తులాల ఆర్డరుకు, 2 బొంబాయి ప్యాషను ఉంగరాలు 2 జతల గాజులు, గొలుసుతో ఒక పతకమును ఉచితంగా యివ్వబడును మీకు నచ్చకపోతే తప్పు వాపసుచేయబడును ఈ అవకాశం పోగొట్టుకొనకుండ వేడే ఆర్డరు యివ్వండి

NEW GOLD SUPPLY Co, (A P M)
Halka No 22, Amritsar

ఇది బొంబాయిలో నిషేధింపబడినది!
పశ్చిమ బెంగాలులో వయోజనులు మాత్రమే చూడ నమతింపబడినది!!
మద్రాసులో యశాతదముగ అదాలగోపాలము చూచుట కనుమతింపబడినది!!!

హజ్జై - ఆజాను

మధుబాల, మోతీలాల్, గోపి, మనోరమ, కకూ నటించినది
ప్రతిదినము 3 ఆటలు : మ 2-45 సా 6-15 రా 9-30 గంటలకు.
పి తరగతులకు ఉదయము 9 30 నుంచి 11 30 వరకు అడ్వాన్సు బుకింగు.
ఆదివారము ఉదయము ఆట 10 గంటలకు
స్వోర్ధు మహా (టెక్నికలర్‌లో)

పంచాయితీ రాజ్యం

(1950 గ్రామ పంచాయితీ చట్టముతో సహా)

గ్రామ పంచాయితీలపై మొదటనముగా వెలువడిన గ్రంథము వెల రు 2-8-0 మాత్రమే రచయితలు శ్రీ చిత్రాపూరి నాగభూషణశాస్త్రులు బి ఏ బి ఎల్ కి (విశ్వజనీనత కొరకు) కొలిపలకు: శ్రీ వరసింహదేవర వేంకటనారాయణగారు (అధ్యక్షులు ఆంధ్రదేశ గ్రామకంఠాలంకరణ సంఘం) ప్రాచీనకాలమునుండి నేటివరకు గ్రామ పంచాయితీల పరిణామము వివరముగా వ్రాయబడినది, 1950 గ్రామ పంచాయితీ చట్టము ఇందు పూర్తిగా ప్రకటింపబడినది. గ్రామ పంచాయితీ నిర్వహణమునకు సంబంధించిన మీటింగులు అక్కౌంట్లు, పన్నులు వసూళ్లు, ఆఫీసువిధానము మున్నగువాటిపై చక్కని సూచనలుకలవు కొ

రైసుమిల్లు ఏలం

వాయుడుపేటలో శ్రీ వెంకటేశ్వర రైసుమిల్లు నెల్లూరు సబ్ జడ్జి కోర్టులో అసలు నెంబరు 209 of 46

వాది - దేవతా చెంగయ్యశెట్టి

ప్రతివాది బెజవాడ మునుస్వామినాయుడు

యీ దావాలో కోర్టువారివలన నియమింపబడిన కమీషనరు:

శ్రీ కోదండరామయ్య, బి. ఏ, బి యల్ అడ్వొకేటు - నెల్లూరు

పై దావాలో వాది ప్రతివాదికి హక్కుబాధ్యత సంబంధంగల షెడ్యూలు దావాలవాయ్యుడుపేటలోని శ్రీ వెంకటేశ్వర రైసుమిలు అందుకు సంబంధించిన యావదాస్తులును 15-12-50 తేది శుక్రవారం పగలు 1 గంటకు మొదలుకొని వాయుడుపేటలో సదరు రైసుమిల్లు ఆవరణములో బహిరంగముగా వేలం పెయబడును

1 షెడ్యూలు

నెల్లూరు రిజిస్ట్రీకు యిలాకా సూళూరుపేట సబ్ డిలోని చేరిన లక్ష్మీఅనంతసాగరం (పురఫ్) అగ్రహారపేట గ్రామంలో ౬

సర్వే నెం	87/8 రు యు 0—72 ట్లు	
,,	87/7 రు యు 0—17 ట్లు	
,,	87/8 రు యు 0—17 ట్లు	

కుల్లు యు 1—6 ట్లు భూమి

హద్దులు

(1) [తూ] కాళహస్తికి పోవు రోడ్డు [ద] చావాలి జ్ఞానమ్మ ములుంతోట యీ భూమిమధ్య డ్రంక [ప] వాజర్ల రామయ్య ములుంతోట [ఉ] అతికి సాహెబు ములుంతోట కొంతవరకు, పసుపులేటి మునుస్వామినాయుడు ములుంతోట కొంతవరకు ఈ చతుర్దిక్కుల హద్దులలోని భూమిన్నీ

(2) 1-వ అయిటం భూమికి ఆనకొని పడమర పార్శం వుండు కె 26 రు పట్టా సర్వే నె 87/4 రు యు 0—4 ట్లు భూమిన్ని

(3) సదరు 2-వ అయిటం భూమిలో తూర్పుతట్టు వుండు కాలి, కాలిలో చావాలి జ్ఞానమ్మకు గల 0-5-0 లం నీరు తోలుకునే భాగపు హక్కు గాక మిగతా యావత్తు హక్కులున్ను

(4) 1-2 అయిటములలో వుండు వీడు చానాజాతి ఫలవృక్షములున్ను

(5) 1-వ అయిటములో దక్షిణపైపున నిర్మింపబడి వుండు పెడల్పు ఉత్తర-దక్షిణం కొల్త 37-6 అడుగులు పొడుగు తూర్పు-పడమర కొల్త 98-4 అడుగులు గల యిటికె రాయి సున్నపు గోడలతో ఇనుప ట్రస్సులు జంకురోకులతో వేయబడియుండు కట్టడము, కిటికీలు, తలుపులు, ద్వారబంధములు వగయిరాలు గలది పకటన్ని

(6) పడమరగా యినుప త్రాపులతో కట్టబడి పైన నీళ్ళ ట్యాంకి అమర్చబడిన కొట్టు పెడల్పు, ఉత్తరం-దక్షిణం కొల్త 8-4 అడుగుల పొడుగు, తూర్పు పడమర 11-0 అడుగులు గలది ఒకటన్ని

(7) ఉత్తరముగా యిటికెరాతి సున్నము మట్టితో కట్టినది పొడుగు తూర్పు-పడమర కొల్త 110-9 అడుగుల పెడల్పు ఉత్తర-దక్షిణం కొల్త 38-6 అడుగులు గలిగి, నిలువు గోడలువరకు కట్టి పైకప్పు మాత్రం అమర్చబడవలసిన కట్టడము పకటన్నీ-

(8) నీళ్ళ ట్యాంకి కొట్టుకు ఉత్తర భాగమున కటబడి వుండు పద్లు జానబోయలతోట్లు 8 తొట్టి 1-8 పొడుగు ఉత్తర-దక్షిణం కొల్త 11-9 అడుగులు పెడల్పు తూర్పు-పడమర కొల్త 13-6 అడుగులు లోతు 4 అడుగులు గలిగినవిన్ని-

(9) పొడుగు 98-6 అడుగులు, పెడల్పు 98-6 అడుగులుగల పద్లు అరిబోయలు యిటికె రాతి కళ్లను పకటి.

(10) యీ ఆవరణములో యుండు యావత్తు యితర కట్టడములు.

(11) పై 5-వ కొలతా కట్టడములో అమర్చబడిన రసకి & హారన్సు బి-6 × H R. 84 × 87½ షోర్సు పవర్ గలిగిన 16 187 నెంబరు గల ఆయిల్ యింజన్ పకటిన్నీ-

అల్లరు, పెల్లరు, అందుకు సంబంధించిన యావత్తు ఫిటింగులున్ను tools న్ను

ఇందుకు సంబంధించిన యావత్తు పైపెన్సులున్ను పర్యవిధములైన హక్కులున్ను

—సర్కారు పాట రు 15,000 లు

2 షెడ్యూలు

1-వ అయిటము పైసుమిల్లుకు సంబంధించి బాజాపార్టు - విడిపామాములు - జంతులేకులు వగయిరా హామాములు

గోతాలు - ఇటికె కూలఅడుగు - క్రూడ్ ఆయిలు ఖాళీపీపాలు వగైరా హామాములు

సర్కారుపాట ఏలము వేయు కాలములో నిర్ణయించబడును.

—కె కోదండరామయ్య,

(అడ్వొకేటు) కమీషనర్

అత్తిపోట అగ్రహారం-నెల్లూరు 26-11-50.

N B వివరములు కమీషనరుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

క్రీడారంగం

బొంబాయిలో క్రికెటు రెండవ టెస్టు

ఇండియా 8 వికెట్లకు 67 పరుగులు

బొంబాయి డిసెంబర్ 1 కామన్వెల్తు జట్లుకు, ఇండియా జట్టుకు నేడు ఇక్కడ క్రికెటు రెండవ టెస్టు ఆట ప్రారంభమైనది

ఇండియాలో యీకింది వారున్నారు విజయమర్చెంటు (కాప్టెన్) ఎస్ ముష్తాక్ అలీ ఆర్ ఉమ్రిగర్, విజయహజారే, డి జి ఘడ్కార్, హెచ్ ఆర్ అధికారి, బి ఎల్ మంజ్రేకర్, బి పి ఆల్వా, వినూమన్కడ్, పి ఎస్ పాయుడు, రతీంద్రనాథ్, 12 వ వాడు, ఎం ఆర్ రేగే

కామన్వెల్తు జట్టులో యీకింది వారు ఉన్నారు వోరెల్ (కాప్టెన్) రిడ్జిలీ, ఇకిన్, ఫిక్లార్, ఎప్పెట్, గింబెట్ స్నూపర్, గ్రీన్స్ లేకర్, బ్రెయిల్, దూలెండు, 12 వ వాడు హాకట్లీ

ఈ జట్టులో పేరుపొందిన బాలరయిన రామధికాను చేర్చకపోవటం యిక్కడ చాలమందికి ఆశ్చర్యం కలిగించింది

ఇండియా జట్టు టాస్ గెలిచి బాటింగు చేయటం ప్రారంభించింది వెంటనే ఒక్క పరుగు కూడ రాకముందే ముష్తక్ అలీ తన బాటుతో తన వికెట్టు నే కొట్టుకొని అవుటయ్యాడు

ఇండియా జట్టు 8 వికెట్లకు 67 పరుగులు

ఇండియాజట్టు బాటింగు చేయుట మారంభించి మధ్యాహ్నం 3 గం సమయానికి 8 వికెట్లు పడ్డానికి 67 పరుగులు మాత్రమే చేయగలిగారు విజయమర్చెంటు 34 పి ఎస్ పాయుడు 17 పరుగులతో బాటింగు చేస్తున్నారు. ముష్తక్ అలీ, హజారే, ఘడ్కార్, అధికారి, మంజ్రేకర్, ఆల్వా వీరందరూ ఒక్క పరుగుకూడ చెయ్యకుండా అవుటైపోయారు ఉమ్రిగర్ 9, మన్కడ్ 4 పరుగులకు అవుటయ్యారు

మొదటి ఇన్నింగ్సు 82 పరుగులు

ఇండియాజట్టు మొదటి ఇన్నింగ్సులో మొత్తం 82 పరుగులు చేసింది. మర్చెంట్ 37 పాయుడు 29పరుగులు చేసి అవుటయ్యారు

హిందూ సమాజ్ బిలియర్డ్సు ఫైనల్

రాజమండ్రి, నవంబరు 30: హిందూ సమాజ్ బిలియర్డ్సు టూర్నమెంటు ఫైనల్ మొన్న సాయంకాలం జరిగినప్పుడు పి. వంకట్రాం (మద్రాసు సుగుణవిలాస సభ) హెచ్ పియర్స్ (కాకినాడ లిటరరీ అసోసియేషన్ 'బి') ని ఓడించెను పోయారు 1013 933

ఆటఅనంతరం అధ్యక్షులైన ఎన్ కామేశ్వరరావుగారు బహుమతులను స్వీకరించారు

హిందూసమాజ సభ్యులు, టూర్నమెంటులో పాల్గొనినవారి గౌరవార్థం సమాజ ఆవరణలో మొన్న విందు చేశారు డి హెచ్ కామేశ్వరరావుగారి విందువలులో కార్యక్రమం ముగిసింది.

ఆలిండియా స్కూల్సు క్రికెటు

పాటియాలా, నవంబరు 29 ఆలిండియా స్కూల్సు క్రికెటు ఉత్తరప్రాంత టూర్నమెంటులో తూర్పుపంజాబుస్కూల్సు జట్టు నేడు ఆట ప్రారంభించిరోజున మొదటిబాటింగు చేసి మొదటిఇన్నింగ్సులో మొత్తం 258 పరుగులు చేసింది. ఈజట్టులో లభపాత్రియా అనువతడు బాటింగులో మంచి నైపుణ్యం చూపి 167 పరుగులు చేసి అవుటుకాకుండా ఉన్నాడు ఈజట్టుతో ఆడుతున్న దక్షిణ పంజాబుస్కూల్సు జట్టు ఆతిథ్యాతి బాటింగు చేయటమారంభించి సాయంకాలం ఆట నిలిపివేసేసమయానికి 2 వికెట్లు నష్టపోయి 81 పరుగులు చేసింది

కామన్వెల్తు జట్టుతో ఆడే యూనివర్సిటీల జట్టు

బొంబాయి, నవంబరు 30 కామన్వెల్తు జట్టుకు, భారత యూనివర్సిటీలజట్టుకు డిసెంబరు 21, 22, 23 లలో కలకత్తాలో క్రికెటు ఆట జరగనున్నది ఇందులో యూనివర్సిటీల తరఫు పాల్గొనే జట్టు ఇట్లు నిర్ణయించబడింది. బి ఆర్ ఇరానీ (కాప్టెన్ బొంబాయి) పి రాయ్ (కలకత్తా) ఎస్ ముష్తాక్ అలీ (బొంబాయి) డి కె గైక్వాడ్ (బరోడా) డి కోకా (గుజరాత్) ఓమ్ ప్రకాష్ (కాశీ), పి డి గోపీనాథ్ (మద్రాసు), ఆర్ సింగ్లా (ఢిల్లీ), ఎల్ టి అదిశేషు (మైసూరు), ఆర్ ఆర్ మెల్కా (పూనా), 12 వ వాడు నజీరాలీఖాన్ (ఉస్మానియా) రిజర్వులు అనంద మోహన్ గుప్త (కాశీ), ఎం డి ఇరానీ (బొంబాయి)

ఇంటర్ యూనివర్సిటీ హాకీ

మద్రాసు నవంబర్ 30 ఇంటర్ యూనివర్సిటీ హాకీ దక్షిణ ప్రాంత పోటీల కార్యక్రమం ప్రకటించబడింది ఈ ఆటలు నాగపూర్ లో జరుగుతవి

ఆటల కార్యక్రమం :- 1951 జనవరి 22 వ ఉత్కల్ పొగార్ జట్టులకు (ఎ), 23 వ మద్రాసు, ఉస్మానియా జట్టులకు (బి), 24 వ జరోడా, కర్నాటక జట్టులకు (సి), 25 వ బొంబాయి, మైసూరు జట్టులకు (డి), 26 వ నాగపూర్, ఆంధ్ర జట్టులకు (ఇ), 29 వ (ఇ), పిలక్ (బై) జట్టులకు (ఎఫ్), 30 వ (డి), (సి) లకు (జి), 27 వ (ఎ), (బి) లకు హెచ్, 28 వ తేదులాన్కూరు (బై), అన్నామలై (జె) లకు (ఐ)

సెమీఫైనల్ :- ఫిబ్రవరి 1 వ (ఎఫ్), (జి), లకు, జనవరి 31 వ (హెచ్), (ఐ) లకు ఫిబ్రవరి 3 వ ఫైనల్ ఆట జరగనుంది

జోలూయా గెలుపు

చికాగో, నవంబర్ 29 ఇదివరకు ప్రపంచ ఛాంపియన్ గా ఉన్న ముష్తియుద్ధ వీరుడు జోలూయా నేటి రాత్రి, ఆర్జెంటైనా ముష్టియుద్ధ వీరుడు సీజర్ బ్రిజన్‌ను 10 వ రౌండులో ఓడించాడు లూయీకి 57, బ్రియన్‌కు 45 పాయింట్లు వచ్చినవి పోటీ ముగిసే సమయకు బ్రియన్ మొగముంతా రక్తపు ముద్ద అయిపోయింది ఎడమకన్ను పైన చీరుకొనిపోయింది ముక్కునుండి రక్తం కారుతున్నది

ఇంటర్ కాలేజి ఆటల పోటీలు

బందరులో ఆటల ఫలితాలు

బందరు, నవంబరు 30: ఆంధ్ర యూనివర్సిటీ యూజువాన్యాన బందరు హిందూ కాలేజి ఆట స్థలంలో జరుగుతున్న ఇంటర్ కాలేజి 'బి' క్రీడా ఆటల ఫలితా లిట్లున్నవి

బాస్కెట్‌బాల్ —గుంటూరు హిందూ కాలేజి జట్టు, నెల్లూరు వి. ఆర్ కాలేజి జట్టును ఓడించింది 41 6

గుంటూరు హిందూ కాలేజి జట్టు విజయవాడ ఎస్ ఆర్ కాలేజి జట్టును ఓడించింది 27-18.

గుంటూరు ఎ సి కాలేజి జట్టు బందరు హిందూ కాలేజి జట్టును ఓడించింది 28 8

వలీబాల్ —బందరు హిందూ కాలేజి జట్టు, గుంటూరు ఎ సి కాలేజి జట్టును ఓడించింది, 15-1, 15-7

బందరు హిందూ కాలేజి జట్టు, బాపట్ల వ్యవసాయ కళాశాల జట్టును ఓడించింది 15 6, 15-5.

గుంటూరు హిందూ కాలేజి జట్టుకు పర్వాపురం కళాశాల జట్టుపై 'వాకోవర్' లభించింది

ఏలూరు సి ఆర్ కాలేజి జట్టు, భీమవరం కాలేజి జట్టును ఓడించింది 15-18, 15 5

నెల్లూరు వి ఆర్ కాలేజిజట్టు విజయవాడ ఎస్ ఆర్ ఆర్ కాలేజి జట్టును ఓడించింది, 15 9, 15-4

ఫుట్‌బాల్ గుంటూరు ఎ సి కాలేజి, ఏలూరు సి. ఆర్ కాలేజిని ఓడించింది 1 0

గుంటూరు ఎ సి కాలేజి, గుంటూరు హిందూ కాలేజిని ఓడించింది 4 0

బందరు హిందూ కాలేజి, భీమవరం కాలేజిని ఓడించెను 3 0.

హాకీ గుంటూరు ఏ, సి కాలేజి జట్టు, నెలూరు వి ఆర్ కాలేజి జట్టుపై గెలుపొందెను 3-1

బాపట్ల వ్యవసాయ కళాశాల జట్టు, భీమవరం కాలేజిపై గెల్చెను 2 0.

టెన్నిస్ : బందరు హిందూ కాలేజి భీమవరం కాలేజిని ఓడించెను 7-5, 6-8

బాపట్ల వ్యవసాయ కళాశాల జట్టు, గుంటూరు హిందూ కాలేజి జట్టును ఓడించింది 4 6, 6-1, 7 5

నెలూరు వి ఆర్ కాలేజి జట్టు, విజయవాడ ఎస్ ఆర్ ఆర్ కాలేజి జట్టుపై గెలుపొందెను 6-4 6-2 (స్వ వి)

సవర్కారు రాజకీయ కార్యకలాపములపై నిర్బంధాలు

బొంబాయి మంత్రి ప్రకటన

బొంబాయి, నవంబరు 30 శ్రీ బి డి సవర్కారుగారి రాజకీయ కార్యకలాపములపై విధించిన నిర్బంధములను తొలగించు ఉద్దేశ్యము బొంబాయి ప్రభుత్వమువారికి లేదని హోంశాఖమంత్రి శ్రీ మురార్జీ దేశాయిగారు ఎత్రికా ప్రతినిధుల ఛలో ఒకప్రశ్నకు సమాధాన మొసంగుచు చెప్పిరి

ఉత్తర ప్రదేశ్ జమీందారీల రద్దు బిల్లు

రాష్ట్రీయ కౌన్సిలు ఆమోదం

లక్నో, నవంబరు 30 1949 సం॥ పు ఉత్తర ప్రదేశ్ జమీందారీల రద్దు మరియు సంస్కరణల బిలును నేడు రాష్ట్రీయ కౌన్సిలు వారు 33 11 వోట్లతో ఆమోదించిరి దీనిని సభవారు పంపిన బిలుకు సభ గా మాడుమ ముఖ్యమార్పులు గావించిరి ఈబిలు తిరిగి దీనిని సభకు పిల్లును రాబోవు మూడు రోజుల భాగమున జరుగు ఎసెంబ్లీ సభ తిరిగి తీర్మానంపై విచారణ జరుపును.

రాజకీయ బాధితుడనని భూమిపొందేప్రయత్నం

బందరు పురపాలక సంఘసమావేశంలో, ఒక సభ్యునిప్రవర్తనపై విరామతీర్మానం

బందరు, నవంబరు 29 ఈ పురపాలక సంఘ సమావేశము చైర్మన్ డా॥ ఆర్ అచ్యుతరామయ్యగారి అధ్యక్షతను జరిగెను ఎజండా ప్రారంభము కాకపూర్వమే చాలా అడ్జర్నమెంటు ప్రతిపాదనలు, పాయింటు ఆఫ్ ఆర్డరులు వచ్చినవి

మొదట డా॥ కోకా నరసింహారావుగారు, ఈ పట్టణకాంగ్రెసు కార్యదర్శి, పురపాలక సంఘసభ్యుడు అగు నిన్నకోట రామలింగంగారు రాజకీయంగా బైటపడకపోకుండా నే, తాను రాజకీయ బాధితులనీ, తనకుకూడా భూమి నిప్పించవలెనని కృష్ణాజిల్లా కలక్టరుగారికి అర్జీ పెట్టుకొనిరి కలెక్టరును దగా చేయుటకు ప్రయత్నించనీ, ఈ నేరమునకు శిక్ష పొందకుండేందుకు మరొక వాదనచేసి ఈ సంఘ ప్రతిష్ఠకు భంగము కలుగజేశారనీ, ఆ విషయమై చర్చించుటకు సభను రద్దు నిమిషాలు వాయిదా వేయాలనీ తీర్మానం ప్రతిపాదించారు చైర్మన్ దానిని త్రోసివేశారు

జి వీరేశుణరావుగారు, ఇండకు ఎలక్ట్రిక్ కనెక్షన్‌లు ఇచ్చు పందర్భమున ఎలెక్ట్రికల్ ఇంజనీరుగారి ప్రవర్తన సక్రమముగా లేనందున అసమ్మతి తెల్పుటకు సభను రద్దు నిమిషములు వాయిదా వేయవలెని ఒక తీర్మానం ప్రతిపాదించారు చైర్మన్ గారు దానిని కూడా త్రోసివేయుచూ, కమీషనరుగారు ఆరోపణలను విచారించి కౌన్సిలుకు నివేదికను పంపాలని ఉత్తర్వు చేశారు

కౌన్సిలర్లు చాలాకాలము క్రిందట పంపిన ప్రశ్నలకు సమాధానము లివ్వలేదనీ, ప్రతిపాదనలను కూడా కౌన్సిలుకు తీసుకురాలేదనీ కనుక చైర్మన్ గారి ఈ ప్రవర్తనకు అసమ్మతి తెలుపుటకు సభను రద్దు నిమిషములు వాయిదా వేయాలని వి వెంకటరత్నంగారు ఒక విరామతీర్మానమును తెచ్చారు చైర్మన్ గారు పెలువవున్న ప్రశ్నలకు సమాధానములు, ప్రతిపాదనలు వచ్చే సమావేశములో తప్పక తెచ్చెదమని చెప్పి విరామ తీర్మానమును త్రోసివేశారు

చైర్మన్ గారు వారిపార్టీ సమావేశములకు మునిసిపల్ రికార్డులను తీసుకువెళ్లుటకు రూల్సుకు విరుద్ధమని కౌపున వారి ప్రవర్తనపట్ల అసమ్మతి తెలుపుటకు సభను రద్దు నిముషములు వాయిదా వేయాలని డాక్టరు కె వరహం హారావుగారు మరో విరామతీర్మానమును ప్రతిపాదించారు. ఈ సమయమున చైర్మన్ గారు అస్వస్థతవల్ల కడలిపోవుటచే విన్నకోట ఉదయభీమరాజుగారు అధ్యక్షతవహించారు విరామతీర్మానముపై కమీషనరు, మేనేజరుగార్లను విచారించగా రికార్డులను తాము పంపుటలేదనీ, చైర్మన్ గారే తీసుకు వెళ్లుకున్నారని తెలిపారు శాశ్వతిక విరామ తీర్మానమును త్రోసివేశారు

ఆస్సాం భూకంపబాధితుల సహాయార్థము రూ 500/-ల విరాళమిస్తూనూ, సెప్టెంబరు నుంచీ వాయిదాలు పడుచూవచ్చిన 50 అయిటములను పరిష్కరిస్తూనూ తీర్మానించాక సమావేశము ముగిసింది

రామలింగయ్యగారు కలెక్టరుకు పెట్టుకొన్న దరఖాస్తులో తాము 1930-లో 1½ ఏండ్లు, 1932-లో 2 ఏండ్లు, 1940 లో 9 నెలలు, 1942-లో 8 ఏండ్లు ఖైదుశిక్ష అనుభవించినట్లు తెలిపారని నరసింహారావుగారు తమ తీర్మానంలో ఉదహరించారు.

అమలాపురం నియోజకవర్గ ఉపఎన్నిక

జగ్గరాజుగారి అభ్యర్థిత్వానికి రాజోలు కాంగ్రెసు వాదుల మద్దతు

రాజోలు, నవంబరు 30 అమలాపురం నియోజకవర్గం ఉపఎన్నిక కార్యక్రమాన్ని చర్చించే నిమిత్తం స్థానిక కాంగ్రెసు నేతలు నిన్న నిక్కడ సమావేశమైనారు ఈ ఉపఎన్నిక సమాప్తమయ్యేవరకు ఈ తాలూకాలలో రాష్ట్రకాంగ్రెసు ఎన్నికలు వాయిదా వేయాలనే తీర్మానాన్ని జిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి బులిస్వామిగారు పరిశ్రమించారు ఈ తాలూకాలోనే కాక ఆంధ్రదేశంలోని అన్ని తావులా, ఈ ఎన్నిక అయ్యేవరకూ, రాష్ట్రకాంగ్రెసు ఎన్నికలు వాయిదా వేయాలని భీమిడిపాటి పర్వతనారాయణ గారు ప్రతిపాదించారు ఈ పారి పోవలెను అభ్యర్థితో పడిన పోటీలో కాంగ్రెసు అభ్యర్థికి విజయం చేకూరటం అంత సులభం కాదనీ, కనక కాంగ్రెసులోని అన్ని వర్గాలవారు జగ్గరాజుగారి గెలుపుకోసం కృషి చేయాలనీ వారు కోరారు (స్వ వి)

హైద్రాబాద్ లో డెటినియ్యుల విడుదల

నికంద్రాబాదు, నవంబరు 30 హైద్రాబాద్ ప్రభుత్వం గతకొన్ని మాసాలలోను ఎంతోమంది మీద దాదాపు 4 వేల మంది, డెటినియ్యులను విడుదలచేసింది వీరిలో చాలమంది కమ్యూనిస్టులని అనుమానించబడినవారు వంటివారే ప్రస్తుతం సంస్థానంలో వివిధ జైళ్ళలోను 1500 వరకు డెటినియ్యులున్నారు వీరిలో కొంతమంది రజాకార్లు, బాసుమార్కెటీర్లు, అక్రమనిల్వదారులు మిగిలిన వారందరూ కమ్యూనిస్టులు.

చతుర్థస్వాతంత్ర్య ప్రణాళికననుసరించి అమెరికా సహాయం

పార్లమెంట్‌లో రంగాగారి ప్రశ్నకు ఆర్థికమంత్రి సమాధానం

న్యూఢిల్లీ, నవంబరు 30 "చతుర్థస్వాతంత్ర్య ప్రణాళిక క్రింద భారత ప్రభుత్వం 8 లక్షల 28 వేల 425 డాలర్ల విలువచేసే సాంకేతిక సహాయం అర్థించిందనీ, అడిగిన సహాయం అంతా యివ్వబడుతుందనే ఆశిస్తున్నాము ఈ సాంకేతిక సహాయకార్యక్రమం విశ్వరాజ్య సమితి తాలూకు ఆయా ప్రత్యేక శాఖల ద్వారా నిర్వహించబడుతుంది" అని భారత ప్రభుత్వ ఆర్థికశాఖామంత్రి శ్రీ సి డి దేశ్‌ముఖ్ గారు ఎన్ జి రంగాగారు వేసిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు దేశ్‌ముఖ్ గారు ఇంకా ఈ క్రింది విషయాలు వెల్లడించారు —అమెరికా ప్రభుత్వం పద్దవంచి సాంకేతిక సహాయం పొందగలందులకై వారితో ఒక ప్రత్యేక ఒడంబడిక చేసుకోవాలని కూడా ఆలోచిస్తున్నాము, ప్రస్తుతం అమెరికా ప్రభుత్వంతో ఈ విషయమై సంప్రతింపులు జరుగుతున్నాయి వారిపద్దనుంచి మనం అపేక్షించే సహాయం ఏమంటే, సాంకేతిక నిపుణులను సాంకేతిక పరికరాలను సప్లయి చేయుటయనీ భారతీయులకు సాంకేతిక శిక్షణఇచ్చి వారిని నిపుణులుగా తర్ఫీదు చేయుట మున్నూ, ఆహార వ్యవసాయ సంస్థనుండి 8 గురు నిపుణులను, ప్రపంచఆరోగ్య సంస్థనుండి 2 రు నిపుణులను, విద్యాజ్ఞానిక సంస్థనుండి 18 గురు నిపుణులను అంతర్జాతీయ కార్మికసంస్థనుండి 2 రు నిపుణులను పంపవలసిందిగా ఇండియాకోరింది

పథ్నాలుగురో పదవాగ గురోభారతీయులకు సాంకేతిక శిక్షణఇవ్వాలని కూడా కోరాము రైల్వే ఇంజన్ల కొనగోలుకు బంజరు భూములను సాగుచేయడానికి వేసిన పథకాలు బ్రహ్మీ, బాహాదరలోయ ప్రాజెక్టు ఉక్కుకార్ఖానాల నిర్మాణపథకం ప్రపంచ బాంకుకు దాఖలుచేసి వీటిలో మొదటి 3 ప్రాజెక్టుల నిర్వహణకోసం ఋణాలు ఇవ్వవలసిందిగా దరఖాస్తులు పెట్టుకున్నాము అడిగినవాటి మీద ఋణాల్ను మంజూరు చేయబడ్డాయి కొత్త ఋణాలకోసం దరఖాస్తులు పెట్టాలనే ఆలోచన ప్రస్తుతం ప్రభుత్వానికి లేదు ప్రపంచ బాంకు వివిధ పథకాల క్రింద యీవిధంగా ఋణాలు మంజూరు చేసింది:

ఇంజన్ల కొనుగోలు పథకం 3 4 కోట్ల డాలర్లు వడ్డీ నూటికి 4 పంతులు ట్రాక్టర్ల కొనుగోలుపథకం: 1 కోటి డాలర్లు, వడ్డీ నూటికి 3½

బొక్రా థేర్మల్ ప్రాజెక్టు 1 కోటి 85 లక్షల డాలర్లు, వడ్డీ నూటికి 4 పంతులు

అ భా. పత్రికాసంపాదకుల వార్షికసభ

ఢిల్లీలో నేడే ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 30 డిసెంబరు 2 తేదీన యిర్పాట ప్రారంభమగు అ భా పత్రికా సంపాదకుల సదస్సు వార్షికసభ కార్యక్రమమును పభా కార్యాలయమువారు విడుదలచేసియున్నారు. డిసెంబరు 1 తేదీ 8 గంటలకు స్థాయిసంఘ-భ కాన్‌స్టిట్యూషన్ క్లబ్బులో జరుగును సెప్టెంబరు 2 తేదీ ఉ॥ 10-30 కు రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ గారు సభను ప్రారంభించుదురు. సా॥ 5-30 కు అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ గారు సభవారికి ప్రభుత్వ భవనములో విందు చేయుదు డిసెంబరు 3 తేదీన ప్రధాని పండిత నెహ్రూగారు సభలో ఉపన్యసించెదరు విషయనిర్ణయ సంఘమువారు ఆమోదించిన తీర్మానములను సభవారు చర్చించెదరు స్థాయి సంఘ సభ్యుల ఎన్నిక జరుగును సా॥ 5-30 కు శ్రీ ఆర్ ఆర్ దివాకర్‌గారు పార్టు మెంటు భవనములో స్థాయిసంఘమువారికి అల్పాహారవిందు గావించెదరు డిసెంబరు 7 తేదీన స్థాయిసంఘ సభ్యులను, ఇతర ఆహూతులను, పాకిస్థాన్ భారత ప్రతికా సంపాదకుల సంఘము కలసి సమావేశమునకై కరాచీ బయలుదేరి వెళ్లెదరు.

శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారు

1 వ తేదీ సాయంత్రం జరుగు అఖిలభారత పత్రికా సంపాదకుల స్థాయిసంఘ సమావేశంలోనూ 2, 3 తేదీల్లో జరుగు వార్షిక భల్లోనూ పాల్గొనుటకు ఆంధ్రప్రతికా సంపాదకుడు శ్రీశివలెంక శంభుప్రసాద్ గారు డిసెంబరు 1 వ తేదీ ఉదయం చెన్నపట్నం నుంచి విమానంలో ఢిల్లీ వెళ్లారు

హైకోర్టులో లాయకాలీ మంత్రివర్గ కేసు ముద్దాయి దరఖాస్తు

హైదరాబాద్ నవంబరు 30 లాయకాలీ మంత్రివర్గ కేసులో ముద్దాయి అయిన ముక్తం అలీఖాన్ తరఫున, ఆ కేసును ప్రత్యేక న్యాయస్థానం నుండి మామూలు కోర్టుకు దేనికై బదిలీ చేయవలసిందని కోరుకూ హైద్రాబాద్ హైకోర్టులో నేడు దరఖాస్తు పెట్టుకోబడింది ఈ దరఖాస్తు మీద అడ్వొకేటు జనరల్‌కు నోటీసులపంపిందిగా ప్రధాన న్యాయమూర్తి ఆర్ ఎస్ జాయ్ ఉత్తరువు చేశారు లాయకాలీ మంత్రివర్గ కేసు ప్రత్యేక న్యాయస్థానం ఎదుట డిసెంబరు 4 వ విచారణకు వస్తున్నది.

హైదరాబాద్ సరిహద్దున కట్టుదిట్టం

కర్నూలుకు పోలీస్ ఐ జి రాక

కర్నూలు, డిసెంబరు 1 పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్ టి జి సంజీవయ్యగారు ఇక్కడికి వచ్చారు హైదరాబాదు సరిహద్దున దట్టపరిచర్యలు జరగకుండా కట్టుదిట్టం చేయడానికే తాను వచ్చినట్లు వారు పత్రికా ప్రతినిధులకు తెలిపారు పిళ్ళైగారు విన్న తిరిగి మద్రాసు వెళ్లారు (పి టి ఐ)

హైద్రాబాద్‌లో ఎన్నికలు

మిగతాదేశంతోపాటేనని మాడపాటి రామచంద్రరావుగారి ప్రకటన

వరంగల్, నవంబరు 29 హైద్రాబాద్ సంస్థాన కాంగ్రెసు కార్యదర్శి మాడపాటి రామచంద్రరావుగారు యిటీవల యిక్కడకు వచ్చినప్పుడు వారికి కలుసుకొనగా హైద్రాబాద్‌లో జనరల్ ఎన్నికలు మిగతాదేశంతో పాటే జరగగలవనీ, ఎన్నికలు 1951 నవంబరులో జరిపాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది కాబట్టి హైద్రాబాద్‌లో కూడ అప్పుడే జరుగగలవనీ అన్నారు సంస్థాన కమ్యూనిస్టులనీ, భారత కమ్యూనిస్టుపార్టీతో సంబంధంలేదనీ, తెలంగాణా దుండగాలాదరింతున్నవారు గూండాలనీ, ప్రజలు వీరిని పటుకొనుటలో సహాయం పడుతున్నారంటే దానికి భయాందోళనలే కారణములనీ అన్నారు

ప్రజాపోరాట సమయంలో నిధికి విరాళాలు సేకరించిన దానిని ఖర్చుచేసిన శాస్త్రీయ కార్యాచరణ సమితి నియమించిన కార్యకర్తలది అనీ, ఏది ఏ మైనప్పటికీ 1948 నవంబరు 30 తర్వాతి, యీ విరాళ విషయంలో ప్రభుత్వోద్యోగులకు లోక్యం చేసుకొనే హక్కు లేదనీ అన్నారు

సంసా కాంగ్రెసు, భారత కాంగ్రెసులో లీనమైనప్పుడు సంస్థానంలో జిల్లా సంఘాలు కేంద్ర సంఘాలు మాత్రమే ఉండుననీ, భాషా ప్రాతి పదికమీద కాంగ్రెసు సంఘాలు ఏర్పడుటం యింతలో ఉండదనీ అన్నారు

హైద్రాబాద్ పూర్వపు జాగుమూన్లారు జనరల్ మేజర్ జయదాన్ సంస్థాన సామ్యవాద దుర్వినియోగం చేశాడనే నేరంపై నుదాసులో అరెస్టు చేయబడినట్లు అధికారికార్యాలు తెలుస్తున్నది అతనిని జామీనుమీద విడుదల చేశారు దర్యాప్తు జరగుతున్నది.

వరంగల్‌కు మోనప్పగారి ఆగమనం

వరంగల్, నవంబరు 29 హైద్రాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ మోనప్పగారు, వరంగల్ జిల్లాలో తిమ్మాపూరోజుల పర్యటన సందర్భమున, నిన్న యిచ్చటికి వచ్చారు వీరికి ఖాజీపేటదగ్గర సంజప్ప కోటె, ఓబుల్ రెడ్డి మున్నగువారు స్వాగతమిచ్చారు. మోనప్పగారు, ఇటీవల కమ్యూనిస్టులనుండి పట్టుబడిన వని చెప్పబడుచున్న, 10 రివాల్వర్లు, 15, రైఫిల్స్ 18 చేతిబాంబులు, 2000, కార్తూసులు, మొదలగు ఆయుధములను పరిశీలించారు ఇటీవలపోలీసువారిచే దాడి చేయబడిన పొఖాలాకొలాకొలమ్మారావుపేట, మొదలగు అలజడి ప్రాంతములలోవారు పర్యటించారు నేడు ఉదయం మోనప్పగారు యితర ఉద్యోగులతో గలసి వర్ధన్నపేట మొదలగు, ఖమ్మంవరంగల్ రోడ్డుపైనున్న పోలీసుక్యాంపులచూడబెళ్లారు

ఆజం అలీఖాన్‌పై బహిష్కరణ ఉత్తరువు రద్దు

నికంద్రాబాద్, నవంబరు 30: హైద్రాబాద్ హైకోర్టు డివిజన్ బెంచివారు నిన్న, 1948 నాటి ప్రజారక్షణ నిబంధన చెల్లదని నిర్ణయించి, అనిబంధనకింద పర్యాటీ అడ్వొకేటు ఆజం అలీఖాన్‌పై జారీ చేయబడిన బహిష్కరణ ఉత్తరువును కొట్టివేశారు.

టి వరలక్ష్మిగారి 76 వ జన్మదినోత్సవం

హైద్రాబాద్, నవంబరు 25 హైద్రాబాద్ మహిళా ఆరోగ్య రిమస్తువాగ, పరిషత్తు స్థాపకురాలైన శ్రీమతి టి వరలక్ష్మమ్మగారి 76 వ జన్మదినోత్సవమును, సుల్తాన్ బజారులోని తెలుగు గ్రంథాలయ భవనంలో గతి మంగళవారం సాయంకాలం జరిపారు ఈ సందర్భమున జరిగిన సభకు విద్వాన్ పి సీతామహారిగారు అధ